ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి


www.janamsakshi.org

సోమవారం 23.12.2024 | సంపుటి : 11 సంచిక : 160 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370





జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్

## ఏప్రిల్ 23 నుంచి

- మే 18న పరీక్ష..
- జూన్ 2న ఫలితాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన వారు వచ్చే ఏప్రిల్ 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 కు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 2న ఫలితాలు విడుదల చేస్తారు. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్

మిగతా 2లో..



రాహుల్‌కు యూపీ కోర్టు

## సమన్లు

**లక్నో(జనంసాక్షి):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి యూపీ కోర్టు సమన్లు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కులగణనపై ఆయన చేసిన


మిగతా 2లో..

# మానవత్వమే లేదు నీకు..

## నువ్వెట్ల హీరోవి?.. శవం ఉండగా సినిమా చుస్తావా..!

అల్లు అర్జున్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భేషరతుగా క్షమాపణలు చెప్పు

పరామర్శించేందుకు లీగల్‌టీమ్ ఒప్పుకోలేదనటం హాస్యాస్పదం: మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డికి సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడిగా తన ఇమేజ్ దెబ్బతీశారంటూ అర్జున్ మాట్లాడటం సరి కాదన్నారు. శనివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనటం

మిగతా 2లో..

### అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల ఆందోళనతో ఉద్రిక్తత..

రేవంతి కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్.. భారీగా పోలీసుల మోహరింపు

2లో

### పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యం

అల్లు అర్జున్‌పై చట్ట ప్రకారమే చర్యలు

ఆయన సినీ హీరో కావొచ్చు.. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలి: డీజీపీ జితేందర్

**కరీంనగర్(జనంసాక్షి):** పౌరులుగా అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై ఆయన స్పందించారు. వ్యక్తిగతంగా తాము ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా డీజీపీ మాట్లాడారు. సంధ్య థియేటర్ ఘటన

మిగతా 2లో..

### పరిస్థితి చేయిదాటిందని చెప్పినా
## అల్లు అర్జున్ వినలేదు



సినిమా చూశాకే వెళ్తా అన్నారు: సీపీ సీవీ ఆనంద్

ఘటన చోటుచేసుకున్న నాటి వీడియో విడుదల చేసిన పోలీసు శాఖ

**హైదరాబాద్(జనంసాక్షి):** తొక్కిసలాట ఘటనకు సంబంధించిన పూర్వాపరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశంలో వివరించారు. 'పుష్ప2' సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. దీనిపై తెలంగాణ

మిగతా 2లో..



## మోసాల పుట్ట 'ధరణి'ని బంగాళాఖాతంలో కలిపాం

### అన్నదాతకు మేలు చేసే 'భూభారతి'ని తెచ్చాం

గులాబీ పార్టీ రంగు లేకుండా పక్కా ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ, డిసెంబర్ 22 (జనంసాక్షి):** మొన్నటి వరకు ప్రజల్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన 'ధరణి' బంగాళాఖాతంలో కలిసి నేడు ఆ స్థానంలో అన్నదాతలకు మేలు చేసే 'భూభారతి'ని తీసుకొచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ఆయన హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి ముందుగా సన్మానం చేసి అభినందన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రైతాంగానికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారనీ అన్నారు. శాసనసభలో జరిగిన అంశాలు అన్ని మీరు ప్రత్యక్షంగా చూసి ఉన్నారు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు, బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో కూడా సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి శనివారం శాసనసభలో భూమాత బిల్లు ఆమోదం పొందింది అన్నారు. జనవరిలో సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అన్నారు. వ్యవసాయం చేయని వారికి రియల్ ఎస్టేట్, గుట్టలకి తప్ప మిగతా రైతాంగానికి రైతు భరోసా వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారని.అన్నారు. వేములవాడలో సహకార బ్యాంకు ప్రారంభోత్సవ సమయంలో చెప్పిన విధంగా ఆర్థిక పరిస్థితి దృశ్య మా మనసు నిండా రైతులకు ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా చేయాలని ఆలోచన ఉంది, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

మిగతా 2లో..



## ఎన్డీయేలో చేరేదిలేదు

మీడియా కథనాలు నిరాధారం: ఎన్‌సీ

**శ్రీనగర్(జనంసాక్షి):** ఇటీవలి జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్ 'ఇండియా' కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఎన్‌సీ పార్టీ భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరనుందని ఓ మీడియాలో కథనం వెలువడింది. దీన్ని నిరాధారమైనదిగా పార్టీ కొట్టిపారేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో చేసిన ఈ వాదనలు పచ్చి అబద్ధమని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు ప్రతిగా ఎన్డీయేలోకి నేషనల్ కాన్ఫరెన్స్ వెళ్లేందుకు సన్నద్ధమవుతోందని వచ్చిన కథనంపై పార్టీ ప్రధాన ప్రతినిధి తన్వీర్ సాదిక్ స్పందించారు. "ఇటువంటి నిరాధార వదంతులను

మిగతా 2లో..

ఈ ఏడాది సైబర్ నేరాలతో

## రూ.297 కోట్లు హాంఫట్

- డిజిటల్ అరెస్టు అనగానే భయపడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు
- పరువుపోతుందనే భయంతో ఫిర్యాదులు చేయడంలేదు
- కరెంట్ ఖాతాల ద్వారానే ఎక్కువగా సైబర్ దాడులు



**హైదరాబాద్(జనంసాక్షి):** సైబర్ నేరాల వల్ల ఈ ఏడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రూ.297 కోట్లు పోగొట్టుకున్నారని కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. పరువు పోతుందనే ఉద్దేశంతో చాలా మంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావట్లేదని తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డయల్ 100కి వస్తున్న ఫిర్యాదులపై స్పందన పెరిగిందన్నారు. ఫిర్యాదులు అందిన తర్వాత ఘటనాస్థలికి వెళ్తున్న సమయం బాగా తగ్గిందన్నారు. రాత్రిపూట పోలీసుల గస్తీ కూడా పెంచామన్నారు. సౌండ్ పొల్యూషన్‌పై తాము తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి మద్దతు వ స్తోందని చెప్పారు. డీజేల సౌండ్‌పై అప్పుడప్పుడు ఇం కా కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 45 శాతం ఎఫ్‌ఐఆర్‌లు పెరిగి న ట్లు వివరించారు. "పెరిగిన ఫిర్యాదుల్లో చిన్నచిన్న చోరీ లు, యాక్సిడెంట్ కేసులు ఉన్నాయి. గతంలో చిన్న ఫిర్యాదులకు ఎఫ్‌ఐఆర్ నమోదు జరగకపోయేది. ఇప్పుడు ప్రతి చిన్న నేరానికి కూడా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంవల్ల కేసుల సంఖ్య పెరిగింది. కిడ్నాప్ కేసుల్లో 85 శాతం పెరుగుదల నమోదైంది. మొబైల్ చోరీల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. సైబర్ నేరాల

మిగతా 2లో..

### రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై
## మోదీ ప్రభుత్వం దాడి

ఎన్నికల సంఘం సమగ్రతను నాశనం చేసేందుకు కేంద్రం కుట్ర : ఖర్గే



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేయడాన్ని తప్పుబట్టారు. ఈసీ సమగ్రతను నాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదొక భాగమని ఆరోపించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై మోదీ ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు."ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేయడానికి మోదీ ఇంతకు ముందు ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇప్పుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు మార్పులు చేస్తున్నారు. ఓటర్ల పేర్లు తొలగింపు, ఈవీఎంలలో పారదర్శకత లేకపోవడం వంటి అక్రమాల గురించి మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈసీ స్పందించలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఇవన్నీ చూస్తుంటే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతోందని స్పష్టమవుతోంది" అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రభుత్వానికి అనుకూలంగా చర్యలు

మిగతా 2లో..



## అమెరికా నిప్పుతో ఆటలాడుతోంది

తైవాన్‌కు సాయంపై చైనా ఆగ్రహం

**బీజింగ్(జనంసాక్షి):** ద్వీప దేశం తైవాన్‌కు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయానికి అమెరికా ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ రక్షణ సాయం అందించడంపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది.అమెరికా నిప్పుతో ఆడుకుంటోందని మండిపడింది. 'తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలు అమెరికా ఆపేయాలి' అంటూ బీజింగ్ విదేశాంగ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో హెచ్చరించింది.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న జో బైడెన తైవాన్‌కు భారీ రక్షణ సాయం ప్రకటించారు. 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయంతో పాటు.. 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాల విక్రయానికి అమెరికా విదేశాంగశాఖ అంగీకరించింది. తైవాన్ రక్షణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, మిలటరీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, యుద్ధ సామగ్రి కొనుగోలు కోసం

మిగతా 3లో..

### రోగిని తీసుకొచ్చేందుకు వెళుతూ
## అనంతలోకాలకు..

ఆసుపత్రి భవనాన్ని ఢీకొట్టి కూప్పకూలిన హెలికాప్టర్

ప్రమాదంలో నలుగురు మృతి.. తుర్కియేలో విషాద ఘటన

**అంకారా(జనంసాక్షి):** తుర్కియేలో విషాదం చోటుచేసుకుంది. వైద్యులతో బయలుదేరిన ఓ అంబులెన్స్ హెలికాప్టర్ ప్రమాదానికి గురయ్యింది. ఆసుపత్రి భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. తుర్కియేలోని అంతల్యా ప్రావిన్సులో ఉన్న

మిగతా 2లో..



ప్రమాదానికి ముందు దట్టమైన పొగమంచులో హెలికాప్టర్ చక్కర్లు..

## కాంగోలో ఘోర ప్రమాదం

బుసిరా నదిలో పడవ బోల్తా • 38 మంది మృతి.. 100 మందికిపైగా గల్లంతు

సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తుండటంతోనే ఘటన



**కిన్‌షాసా(జనంసాక్షి):** కాంగో లోని బుసిరా నదిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పడవ బోల్తా పడి 38 మంది మృతి చెందారు. ఈ ఘటలో 100 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తుండటంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు

మిగతా 2లో..



ప్రధాని మోదీకి మరో

## అత్యున్నత పురస్కారం

'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్

**కువైట్ సిటీ(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ కి కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబా ఈ అవార్డును మోదీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోదీకి లభించిన 20వ అంతర్జాతీయ అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్,

మిగతా 2లో..

దాడులు.. ప్రతిదాడులతో పశ్చిమాసియాలో

## తారస్థాయికి ఉద్రిక్తతలు

ఇజ్రాయెల్‌పై దాడులకు ప్రతీకారంగా హూతీలపై అమెరికా ప్రతీకార దాడులు

క్షిపణి నిల్వ కేంద్రం, కమాండ్ కంట్రోల్ ధ్వంసమే లక్ష్యంగా బాంబుల వర్షం



**న్యూయార్క్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ప్రారంభమైన పోరు క్రమంగా విస్తరిస్తోంది. రోజుకో దాడి, ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. శనివారం హూతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌పై క్షిపణులు ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే, దీనికి అమెరికా ప్రతీకార దాడులు చేసింది. హూతీల క్షిపణి నిల్వ కేంద్రం, కమాండ్ కంట్రోల్ సదుపాయాల ధ్వంసమే లక్ష్యంగా దాడులు నిర్వహించినట్లు అగ్రరాజ్యం వెల్లడించింది.'హూతీల కార్యకలాపాలు దెబ్బతినేలా దాడులు నిర్వహించాం. ఎర్ర సముద్రం, బాబ్ అల్ మాండెబ్, ఏడెన్ గల్ఫ్‌లో వ్యాపార నౌకలపై దాడులు చేశాం. దీంతో హూతీల కార్యకలాపాలకు అంతరాయం కలిగించడమే దీని లక్ష్యం' అని అమెరికా మిలిటరీ అధికారులు తెలిపారు. మరోవైపు గత గురువారం యెమెన్ పై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు చేశాయి. ఈ దాడులు హూతీల సైనిక స్థావరాల లక్ష్యంగా జరిపినట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి. దీనికి ప్రతీకారంగా శనివారం ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌పై ప్రొజక్టైల్ క్షిపణులను ప్రయోగించాయి. వీటిని అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ సైన్యం విఫలమైంది. ఫలితంగా 16 మంది గాయాలపాలయ్యారు. రక్షణ వ్యవస్థలు అడ్డుకోలేకపోవడంపై టెల్‌అవీవ్ విచారణకు ఆదేశించింది. టెల్‌అవీవ్‌పై హూతీలు దాడులు చేసిన కొన్ని గంటల్లోనే అమెరికా ప్రతీకార దాడులు నిర్వహించడం గమనార్హం.గాజాలో యుద్ధం మొదలైనప్పటినుంచి హూతీలు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులకు పాల్పడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. తాము పాలస్తీనియన్లకు సంఘీభావంగా వ్యవహరిస్తున్నామని హూతీ తిరుగుబాటుదారులు పేర్కొంటున్నారు. గాజాపై యుద్ధాన్ని ఆపేవరకు ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగిస్తామన్నారు. దీంతో హూతీల సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ప్రతిదాడులు చేస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
23.12.2024

## పరిస్థితి చేయిదాటిందని చెప్పినా
# అల్లు అర్జున్ వినలేదు

**సినిమా చూశాకే వెళ్తా అన్నారు : హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్**
**ఘటన చోటుచేసుకున్న నాటి వీడియో విడుదల**

అసెంబ్లీలోనూ చర్చ జరిగింది. అనంతరం అల్లు అర్జున్ కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. మీడియా సమావేశంలో స్పందించారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన పూర్వాపరాలను వివరించారు. ఘటనకు సంబంధించి పోలీసుల ఆధ్వర్యంలో ప్రజెంటేషన్ ఇచ్చారు.కాగా సంధ్య థియేటర్ వద్ద డిసెంబరు 4న రాత్రి ఏం జరిగిందే విషయాన్ని చిక్కడపల్లి ఏసీపీ రమేశ్ కుమార్ మీడియాకు వివరించారు. "అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌ని కలిసి తొక్కిసలాటలో మహిళ చనిపోయారు, బాలుడు తీవ్రంగా గాయపడ్డారు.పరిస్థితి అదుపుతప్పింది. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించాం. అయినా.. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి జరిగిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పా. మీకు అధికారులంతా సహకరించి రూట్ క్లియర్ చేశారు. దయ చేసి ఇక్కడి నుంచి ఖాళీ చేయండి అని చెప్పా. సినిమా చూసిన తర్వాతే వెళ్తానని చెప్పారు. వెంటనే డీసీపీకి చెప్పాం. ఆయన.. మేము లోపలికి వచ్చి 10 నిమిషాలు సమయం ఇచ్చాం. ఆ తర్వాత అల్లు అర్జున్‌ను బయటకు తీసుకొచ్చాం. మేం లోపలికి వెళ్లే వీడియోలు ఉన్నాయి. అల్లు అర్జున్‌తో మాట్లాడే ఫుటేజ్ కోసం ట్రై చేశాం దొరకలేదు" అని చిక్కడపల్లి ఏసీపీ మీడియాకు వివరించారు. "అల్లు అర్జున్ వద్దకు మేము వెళ్లేందుకు మేనేజర్ ఒప్పుకోలేదు. అక్కడి నుంచి అల్లు అర్జున్ వెళ్లకపోతే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పాం" అని చిక్కడపల్లి ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొన సాగుతోందని, న్యాయ పరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధాన మిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకున్నా, మిస్ బిహేవ్ చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీపీ హెచ్చరించారు. దీనిపై పూర్తి బాధ్యత సప్లై ఏజెన్సీలదేనన్నారు. ప్రజలకు ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత కూడా వీఐపీలదే అని స్పష్టం చేశారు.

## రాహుల్‌కు యూపీ కోర్టు సమన్లు

వ్యాఖ్యలపై బరేలీ జిల్లా కోర్టు ఈ సమన్లు జారీ చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.'ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కులగణనపై చేసిన వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధానికి దారి తీసేలా ఉన్నాయి. అందుకే ఆ వ్యాఖ్యలపై తొలుత ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో కేసు దాఖలు చేశాం. అక్కడ కేసును కొట్టివేశారు. దీంతో బరేలీ జిల్లా కోర్టును ఆశ్రయించాం. ఈ క్రమంలోనే కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 7న హాజరుకావాలని కోర్టు అందులో పేర్కొంది' అని పిటిషనర్ తెలిపారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై
# మోదీ ప్రభుత్వం దాడి

చేపడుతోందని ఆరోపించారు. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఇప్పటికే స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ.. అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని అన్నారు.కాగా ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు.. ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీ వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి.

## కాంగోలో ఘోర ప్రమాదం

తెలుస్తోంది.ఫెర్రీలో 400 మందికి పైగా ప్రయాణికులు ఉనట్లు స్థానికులు పేర్కొన్నారు. వారంతా క్రిస్మస్ వేడుకల కోసం సొంతూళ్లకు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైన వారిలో ఇప్పటివరకు 20 మందిని రక్షించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఫెర్రీ సిబ్బంది సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని అధికార వర్గాలు తెలిపాయి. నాలుగురోజుల క్రితం సైతం ఓ నదిలో పడవ బోల్తా పడి 25 మంది మృతి చెందారు. ఈ క్రమంలోనే మరో ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలించవద్దని అక్కడి అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు వాటిని పట్టించుకోవడం లేదు. దీంతో ప్రయాణికులను తరలించే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి.

## మోదీకి మరో
# అత్యున్నత పురస్కారం

జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆదివారం ఆ దేశ ఎమిర్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతంతోపాటు ఫార్మా, ఐటీ, ఫిన్‌టెక్, సెక్యూరిటీ వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య సాధారణ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖాలీద్ అల్-సబాతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం వంటి రంగాలపై చర్చలు నిర్వహించారు. అంతకుముందు బయాన్ ప్యాలెస్‌లో గౌరవ వందనం స్వీకరించారు.

## ఎన్డీయేలో చేరేదిలేదు

వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యం. సీఎం ఒమర్ అబ్దుల్లా కలిసినట్లు చెబుతున్న భాజపా అగ్రనాయకత్వం పేర్లను బహిర్గతం చేయాలి. లేకపోతే.. బహిరంగ క్షమాపణ చెప్పి, ఆ కల్పిత కథనాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవు'' అని 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. ఇటీవల దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్మూకశ్మీర్‌కు వీలైనంత త్వరగా రాష్ట్రహోదా పునరుద్ధరణతోపాటు స్థానికంగా ఉగ్రవాదం కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై చర్చించారు. అయితే, ఈ సమావేశం గురించి మీడియా సహా అందరికీ తెలిసిందేనని సాదిక్ అన్నారు. ఈ భేటీపై ఇతరత్రా వాదనలు చేస్తే మాత్రం.. వాటిని రుజువు చేయాల్సి ఉంటుందని సవాల్ విసిరారు.

## కాచిగూడ-చెన్నై ఎగ్మోర్
# రైలులో దట్టమైన పొగలు

**గద్వాల(జనంసాక్షి):**కాచిగూడ నుంచి చెన్నై వెళ్తున్న చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో పొగలు వ్యాపించడం కలకలం రేపింది. గద్వాల రైల్వే స్టేషన్ కు రైలు చేరుకున్న సమయంలో బీ4 బోగీ కింది భాగంలో దట్టమైన పొగలు వ్యాపించాయి.దీంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది ప్రయాణికులకు కిందకు దించి.. మరమ్మతులు చేపట్టారు.

# మానవత్వమే లేదు నీకు..

హాస్యాస్పదమన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక నుంచి బెనిఫిట్ షోలు ఉండవని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇదే అంశంపై పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా స్పందించారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ తెలిపారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సామాన్యులను కష్టపెడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించే ప్రయత్నం చేస్తే స్వాగతించాల్సింది పోయి, వెంటనే సినీ నటుడు అల్లు అర్జున్ ప్రెస్?మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని బలుమూరు వెంకట్ ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై నటుడు అల్లు అర్జున్ ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకుని అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరు తప్పు చేసినా ప్రజా ప్రభుత్వంలో న్యాయం, ధర్మం వైపు అండగా నిలవాల్సిన బాధ్యత సీఎంకు ఉంటుందని అదే విషయాన్ని రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో తెలియజేస్తే ఆ వెంటనే అర్జున్ మీడియా సమావేశం పెట్టడం సరిగాదని వెంకట్ మండి పడ్డారు.

**అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చింది**

సినీ ప్రముఖులు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, అదే సమయంలో మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరముందని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ సూచనలు చేస్తే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తుందని దానిలో భాగంగానే అల్లుఅర్జున్ సినిమాకు టికెట్ రేట్లు పెంచి ఆదుకున్న విషయాన్ని చామల గుర్తుచేశారు.

**అలా అనడం విడ్డూరంగా ఉంది :**

'సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన గురించి సీఎం వాస్తవాలు ప్రజలకు వెల్లడిస్తే హీరో అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టి ఎవరో రాసిచ్చిన నోట్ చదివి వెళ్లిపోయారు తప్ప, బాధ్యతగా వ్యవహరించలేదని' చామల కిరణ్ కుమార్ తెలిపారు. అల్లు అర్జున్ ప్రజలకు ఏం సందేశం చెప్పాలనుకుంటున్నారో ల్లు అర్జున్ ప్రజలకు ఏం సందేశం చెప్పాలనుకుంటున్నారోకనీస అవగహన లేకుండా ప్రవర్తిస్తున్నారని చామల విమర్శించారు. ప్రముఖులు భయటకు వెళ్లినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా బాధ్యతగా ఉండాలని సీఎం రేవంత్ చెప్పినప్పుడు హీరోను టార్గెట్ చేస్తున్నారనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు హీరోలను రియల్ హీరోలుగా అనుకుంటారు కనుక నిజ జీవితంలోనూ సినీ హీరోలు సినిమాలోనే కాదు నిజ జీవితంలోనూ బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు.

## ఈ ఏడాది సైబర్ నేరాలతో
# రూ.297 కోట్లు హాంఫట్



వల్ల డబ్బులు పోగొట్టుకున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రజల్లో ఎంత అవగాహన కల్పించినా.. ప్రజలు మోసపోతున్నారు. డిజిటల్ అరెస్టు అన గానే భయపడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. పెట్టు బడుల విషయంలోనూ మోసపోతున్నవారు అధిక సం ఖ్యలో ఉన్నారు. గతేడాది కంటే 91 శాతం ఎక్కువ డబ్బు పోగొట్టుకున్నారు. కరెంట్ ఖాతాల ద్వారా సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఎటువంటి విచారణ లేకుండానే కొందరికి బ్యాంక్ సిబ్బంది కరెంట్ ఖాతాలు ఇస్తున్నారు. కొందరు బ్యాంక్ సిబ్బంది కూడా సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నారు" అని సీవీ ఆనంద్ వివరించారు.

## రోగిని తీసుకొచ్చేందుకు వెళుతూ
# అనంతలోకాలకు..

ఓ రోగిని ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు ముగ్లా ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ వైద్య బృందం హెలికాప్టర్‌లో బయలుదేరింది. ఇద్దరు పైలట్లు, ఓ వైద్యుడు, మరో వైద్య సహాయకుడు అందులో ఉన్నారు. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న క్రమంలో ఆసుపత్రి నాలుగో అంతస్తును ఢీకొట్టి.. నేలకూలింది. దాంతో అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.దట్టమైన పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఆసుపత్రి భవనం బయట హెలికాప్టర్ శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్
# ఏప్రిల్ 23 నుంచి

నిర్వహించనున్న విషయం తెలిసిందే. మెయిన్‌లో కనీస స్కోర్ సాధించిన 2.50 లక్షల మంది మాత్రమే ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, అమ్మాయిలు రూ.1600, ఇతరులు రూ.3,200 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. మే 11 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 23 ఐఐటీల్లో ప్రస్తుత విద్యా సంవత్సరం 17,695 బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్) సీట్లు అందుబాటులో ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరం(2025-26) మరికొన్ని సీట్లు పెరిగే అవకాశముంది. మరోవైపు అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణులైన వారు బీఆర్క్ కోర్సుల్లో చేరాలనుకుంటే ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టు(ఏఏటీ) రాయాల్సి ఉంటుంది. ఇది జూన్ 5 నిర్వహిస్తారు.

పరీక్షా కేంద్రాలు

తెలంగాణ: ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ ఏపీ: శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, అమలాపురం, అనంతపురం, భీమవరం, చీరాల, చిత్తూరు, ఏలూరు, గుడ్లవల్లేరు, గూడూరు, కడప, కాకినాడ, కర్నూలు, మార్కాపురం, మైలవరం, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, సూరంపాలెం, తాడేపల్లిగూడెం, తిరుపతి, విజయవాడ

అడ్వాన్స్‌డ్ పరీక్ష తర్వాత షెడ్యూల్

మే 22: పరీక్షకు సంబంధించిన అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలు వెబ్‌సైట్లో ఉంచుతారు మే 26: ప్రాథమిక కీ విడుదల, మే 26-27 వరకు: కీపై అభ్యంతరాల స్వీకరణ, జూన్ 2: ఉదయం 10 గంటలకు తుది కీ, ఫలితాల విడుదల, జూన్ 2, 3: ఏఏటీ రాసేందుకు రిజిస్ట్రేషన్, జూన్ 5: పరీక్ష, జూన్ 8: ఫలితాలు

## పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యం

దురదృష్టకరం. అల్లు అర్జున్ కు మేం వ్యతిరేకం కాదు. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నాం. పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యం. ఆయన సినీ హీరో కావొచ్చు.. క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పౌరుల భద్రతకు మంచిది కాదు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదు. జర్నలిస్టుపై దాడి కేసులో సినీనటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశాం. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు ఉంటాయి.

## అల్లుఅర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

**హైదరాబాద్(జనంసాక్షి):**ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల ఆందోళనతో జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రేవతి మరణానికి అల్లు అర్జునే కారణమంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మృతురాలు రేవతి కుటుంబానికి వెంటనే రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. ఆయన ఇంట్లోకి నినాదాలు చేసుకుంటూ దూసుకెళ్లేందుకు యత్నించారు. రాళ్లు తగిలి అల్లు అర్జున్ ఇంటి ఆవరణలోని పూల కుండీలు, గార్డెన్?లోని మొక్కలు ధ్వంసమయ్యాయి. విద్యార్థి సంఘాల ఆందోళన నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. నివాసం దగ్గర అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీగా మోహరించారు. ఘటన జరిగిన సమయంలో నటుడు అల్లు అర్జున్ తన నివాసంలో లేరని సమాచారం. విషయం తెలుసు కున్న ఆయన మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకుని ఈ ఘటనపై ఆరా తీస్తున్నారు. జరిగిన రాళ్ల దాడిపై సెక్యూరిటీ సిబ్బంది జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

**సంయమనం పాటించాలి :** అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిపై ఆయన తండ్రి అల్లు అరవింద్? స్పందించారు. "మా ఇంటి ముందు జరిగిన ఘటన మీరంతా చూశారు. ఇలా ఎవరికీ జరగకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో అందరూ సమయనం పాటించాలి అదే మంచిది. తొందరపడి చర్యలకు దిగొద్దు" అని అల్లు అరవింద్ తెలిపారు. ఈ రాళ్ల దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారా? అని మీడియా ప్రశ్నకు అల్లు అరవింద్ స్పందించకుండా వెళ్లిపోయారు.



## రూ.5వేల కోట్ల ఖర్చుతో..
### జెఫ్‌బెజోస్ వివాహ వేడుక!

**జనంసాక్షి:**ప్రపంచ కుబేరుల్లో ఒకరు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రియురాలు లారెన్ శాంచెజ్‌తో పెళ్లికి సిద్ధమయ్యారు.గతేడాది నిశ్చితార్థం చేసుకోగా.. వచ్చే వారం వివాహం చేసుకోనున్నారు. కొలరాడోలోని ఆస్పెన్‌లో సన్నిహితులు, కుటుంబసభ్యుల సమక్షంలో ఈ నెల 28న వీరి వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. బిల్‌గేట్స్ లియోనార్డో డికాప్రియో జోర్డాన్ రాణి రానియా వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు సమాచారం. దాదాపు 180 మంది పాల్గొనే ఈ వేడుక కోసం ఓ విలాసవంతమైన రెస్టారంట్‌ను అద్దెకు తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అతిథుల వసతి కోసం లగ్జరీ హోటల్స్, ప్రైవేటు సౌధాలు ముందస్తు బుకింగ్ చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా వివాహ వేడుక కోసం దాదాపు 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. జెఫ్ బెజోస్ లారెన్‌లు 2018 నుంచే డేటింగ్‌లో ఉన్నారు. 2019 వరకు ఆ విషయం బయటకు రాలేదు. అదే ఏడాది బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో ఉన్న 25 ఏళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. మెకంజీతో ఆయనకు నలుగురు సంతానం ఉన్నారు.గతేడాది మే నెలలో బెజోస్, లారెన్ నిశ్చితార్థం చేసుకున్నట్లు వార్తలొచ్చాయి. ఈ సందర్భంగా 2.5 మిలియన్ డాలర్ల విలువైన వజ్రాల ఉంగరాన్ని శాంచెజ్‌కు బెజోస్ ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి. 54 ఏళ్ల లారెన్ గతంలో జర్నలిస్టుగా పని చేశారు. ప్రస్తుతం ఆమె దాతృత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

## 'నేనింకా బతికేఉన్నా..
**- కింగ్ చార్లెస్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**జనంసాక్షి:**బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ తన ఆరోగ్యం గురించి ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీరు ఎలా ఉన్నారంటూ భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కింగ్ చార్లెస్.. "నేనింకా బతికే ఉన్నా" అని చెప్పడం గమనార్హం.ఈస్ట్ లండన్‌లోని వాల్తామ్ ఫారెస్ట్ టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కింగ్ చార్లెస్ దంపతులు.. సాధారణ పౌరులతో భేటీ అయ్యారు. ఈ క్రమంలో అక్కడున్న యువకులు, అత్యవసర సేవల సిబ్బంది, వాలంటీర్లు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో బ్రిటన్ రాజు ముచ్చటించారు. ఈ సందర్భంగా భారత సంతతి సిక్కు ప్రతినిధి హర్విందర్ రతన్ మాట్లాడుతూ.. రాజు గారు.. మీరు ఎలా ఉన్నారు? అని అడిగ్గా.. నేనింకా బతికే ఉన్నానని సరదాగా చెప్పడంతో అక్కడున్నవారంతా చిరునవ్వు చిందించారు. బ్రిటన్ రాజు చార్లెస్ ఇటీవల క్యాన్సర్ బారినపడ్డారు.. చికిత్స తీసుకున్న అనంతరం కోలుకున్న ఆయన.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజల్లోకి వస్తున్నారు. అనేక బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ ఏడాది చివరి కార్యక్రమంగా వాల్తామ్ ఫారెస్ట్ టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఓ ఈవెంట్‌లో ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నారులకు క్వీన్ కెమిల్లా.. బొమ్మలు బహుమతిగా ఇవ్వంతోపాటు స్థానిక ఫూడ్‌బ్యాంక్‌కు ఆహారం అందించారు.



# మోసాల పుట్ట 'ధరణి'ని బంగాళాఖాతంలో కలిపాం




ఆర్థిక పరిస్థితి చూస్తే తెలంగాణ రాష్ట్రనీ ఏర్పడిన ప్పుడు మిగులు బడ్జెట్ తో అప్పగిస్తే ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు, గత ప్రభుత్వం జీతాలు, పెన్షన్లు ఒకటో తారీకు ఇవ్వలేకపోయారన్నారు. గ్రామ పంచాయతీల బిల్లులు కట్టారా, కాంట్రాక్టుల బిల్లులు చెల్లించారా ఏం చేశారు అని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఇంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తి చేసాం, నూతన మార్కెట్ పాలకవర్గాలు రైతు సమస్యలను దృష్టిలో పెట్టుకొని సేవ చేయాలి గ్రామాల్లో 90% కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్నారని అన్నారు. మహిళలు ఇప్పటివరకు 4000 కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్ ప్రయాణం చేశారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం గ్రామాల్లో సాంకేతికంగా ఇందిరమ్మ ఇల్ల సర్వే జరుగుతుంది అని రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా పార్టీ రంగు లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అన్నారు. ఎక్కడ తప్పు జరిగిన ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించలేకపోయారు అన్నారు. ఆది శ్రీనివాస్, నేను పద్మశాలిలు,రైతులకు సంబంధించిన సమస్యలు, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం ,వేములవాడ దేవాలయ అభివృద్ధి,కలికోట సూరమ్మ ప్రాజెక్టు, ముంపు ప్రాంత బాధితుల సమస్యలపై రిక్వెస్ట్ చేసి అన్ని పనులు చేస్తున్నాం అన్నారు .ప్రతి పక్షాలు ప్రభుత్వాన్ని బదనం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకొని భవిష్యత్తు నాలుగు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే విధంగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా ఉండి విజయం సాధించాలి రచ్చబండ దగ్గర కూర్చుని పదేళ్లలో మీరు ఏం చేశారు పది నెలల్లో మేము ఏం చేశాం అని చర్చ చేయండి అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు నిరంతరం శ్రమిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి ప్రజల్లో ఎక్కడైనా అభద్రతాభావం ఉంటే అన్ని రకాలుగా ధైర్యం ఇవ్వాలి , 28వ తేదీ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి ఆ రోజు సీనియర్ సిటిజన్స్ కి సన్మానం చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. అలాగే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు రాజుగా చేసే సంకల్పంలో మీరంతా భాగస్వామ్యులు కావాలి..ఈ ప్రాంతంలో రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆ ఇబ్బందులను అధిగమించడానికి మీరంతా సహాయ సహకారాలు అందించాలి.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తూ, రైతులు పండించిన పంటకు మద్దతు ధర, సకాలంలో ఎరువులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అండగా ఉండాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వం అన్నదాతలకు ఆపన్న హస్తమందించేదే ప్రజా ప్రభుత్వం అన్నారు.ఆనాడు రైతులు పడే ఇబ్బందులను చూసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు..రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశాం,బిఆర్ఎస్ వారు రైతు రుణమాఫీ పేరిట పావలా పావలా చేశారు.ప్రజా ప్రభుత్వం కొలువు దీరక సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 25 లక్షల మందికి 21 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు.రైతులకు వివిధ రూపాలలో 55 వేల కోట్లు ఇవ్వడం జరిగింది,గత ప్రభుత్వంలో వడగళ్ల వాన వల్ల నష్టపోతే రూపాయి కూడా ఇవ్వలేదు ,ప్రజా ప్రభుత్వంలో పంట బీమా సౌకర్యం కల్పించామన్నారు.గత ప్రభుత్వం రైతుబంధు పేరిట కొండలకు గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఇస్తే20వేల కోట్ల రూపాయల రైతుబంధు నిధులు అనర్హుల చేతికి వెళ్లడం జరిగింది.గత ప్రభుత్వంలో తాలు. తప్ప పేరుతో రైతులను నిలువున ముంచారు ,ప్రజా ప్రభుత్వంరైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసిన ధాన్యం తరలించేందుకు ఐదు లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగింది.రైతు పండించిన సన్నపు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగింది.యంగ్ ఇండియా, రైసింగ్ తెలంగాణ నినాదంతో ప్రజా ప్రభుత్వ ముందుకు పోతుంది .ఇప్పటికే 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ వస్తే మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే 12వేలతో మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగింది.మనం స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటలను ప్రారంభం చేస్తే బీఆర్ఎస్ వారు విద్వేషపు వాట్స్ అప్ యూనివర్సిటీ తెరిచారు, పిచ్చిపిచ్చి రాతలతో రోతల పుట్టించేలా వాట్సప్ యూనివర్సిటీల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.కాళేశ్వరం చుక్కనీర్ లేకుండా 1.60 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించడం జరిగింది.గత వారం రోజులుగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కేవలం ఒక కుటుంబం కోసం సభను స్తంభింప చేయాలని చూశారు.గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడలో సుమారు 1000 కోట్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను నేడు నెరవేర్చే బాధ్యత నాకు వచ్చింది అన్నారు.నాపై గెలుపొంది 14 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రమేష్ బాబు చందుర్తి మోత్కరావుపేట రోడ్డుకు అనుమతులు తీసుకురాలేకపోయారు,నేను ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరంలోనే చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగింది అన్నారు.మర్రిపెల్లి ప్రాజెక్టు, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు ముమ్మరంగ కొనసాగుతున్నాయి,వేములవాడ ఆలయ విస్తీర్ణంతోపాటు, రోడ్డు వెడల్పు పనులు త్వరలో చేపడతాం అన్నారు.అమావాస్యకు,పున్ననికి వచ్చే వారు కూడ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. రాజన్న సొమ్ము అనా పైసా కూడా వృధా కాకుండా రాజన్న ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మన్నారు.కొంత మందికుట్ర కుతంత్రాలు చేసుకుంటూ ప్రభుత్వానికి నిందలు ఆపాదించాలని చూస్తున్నారు. రాజన్న భక్తులకు మెరుగైన సేవలు కల్పించడానికి కృషి చేస్తననిరాజన్న సొమ్ము అణ పైసా కూడా వృధా కానివ్వను ఎలాంటి పొరపాటు ఎక్కడ కూడా జరగలేదు.. 24 గంటలు కాకముందే అధికారులు రాజన్న ఆలయ సొమ్ము వృధా కాలేదని ప్రకటన ఇచ్చారు.అధికారులు ప్రకటన ఇచ్చిన కూడా కొందరు ఇష్టానుసారంగా మాటలు మాట్లాడుతూన్నారు,రాజన్న ఆలయ అభివృద్ధి చేసే భాగ్యం కల్పించినందుకు నా జీవితం ధన్యమైందిమాట ఇవ్వకున్న రాజన్న ఆలయ అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగింది,రాజన్న ఆలయం పై అపవాదు వేస్తే ,రాజన్నను రాజకీయాల్లోకి తీసుకురావాలని చూస్తే పుట్టగతులు ఉండవు అన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిపై పోటీ పడదాం.రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతే కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు .ప్రతిపక్షాలు అధికార పార్టీపై వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు అన్నారు.

# అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

- సంచలనం సృష్టించిన పెబ్బేరు జాతీయ రహదారి కేసు
- రెండు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు
- బంగారం, 3సెల్ ఫోన్లు, 2 బైకుల స్వాధీనం
- ప్రత్యేక పోలీసు బృందాలను అభినందించిన మల్టీజోన్-2 ఐజి సత్యనారాయణ





**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి)** : అంతర్రాష్ట్ర దారి దోపిడీ దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు మల్టీజోన్- %××% ఐజి.సత్యనారాయణ తెలిపారు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హైవే -44 దారి దోపిడీ సంఘటనను సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2రోజుల్లో కేసును ఛేదించి శభాష్ అనిపించుకున్నారు. ఈ నెల 13న 8మంది కుటుంబ సభ్యులు కారులో తీర్థ యాత్రలు ముగించుకొని 18న ఉదయం 2:00లకు పెబ్బేరు శివారులో వాహనం నిలిపి నిద్రపోయారని,కొంతమంది గుర్తు తెలియని దుండగులు వచ్చి కారు, అందులో ఉండే మనుషులపై రాళ్లతో దాడి చేశారని వెల్లడించారు. మహిళల మెడలో బంగారు నగలు లాక్కొని పారిపోతుంటే అడ్డుపడగా, వారిపై దాడి చేసి పారిపోయారని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడానికి ఎస్పీ. గిరిధర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 21న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగ నేరం ఒప్పుకున్నట్లు ఐజీ వెల్లడించారు.

### పథకం ప్రకారం దారీ దోపిడీ

మహారాష్ట్రకు చెందిన ఆరుగురు నేరస్తులు ముందే వేసుకున్న పథకం ప్రకారం దారి దోపిడీ చేశారు. బద్రి గజానన్, పిరోజే ఇద్దరు చేరుకు ట్రాక్టర్లను పెబ్బేరు జాతీయ రహదారిపై నిలిపారు.మిగిలిన నలుగురు బైక్ లపై వచ్చి ఆగి ఉన్న కార్లను చూశారు.కారులో అందరూ పడుకున్న విషయం తెలిసి లగేజ్ బ్యాగ్ లను చెక్ చేశారు. అందులో ఏమి లేకపోవడంతో కారు వద్దకు వచ్చి మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలు దోపిడీ చేయాలని రాళ్లతో దాడి చేశారు. అనంతరం మెడలో ఉన్న బంగారం లాక్కొని పారిపోతుండగా, అడ్డుపడిన వారిని రాళ్లతో దాడి చేసి అక్కడి నుండి నిందితులు పారిపోయారు.కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో నేరస్తులను రెండు రోజుల్లో పట్టుకున్నారు.నిందితుల నుంచి 2 20గ్రాముల పుస్తెల తాడు, బంగారు చైన్, నల్ల పూసల దండ, 3 ఫోన్ లు, 2 బైకులు స్వాధీన పర్చుకున్నారు.మొత్తం విలువ రూ. 7లక్షల దాక ఉంటుందని పోలీసులు తెలిపారు. మిగిలిన ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నారు. వారిని కూడా పట్టుకోవడానికి పోలీసుల ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఐజీ వెల్లడించారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన పెబ్బేరు ఎస్సై , హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు, నరసింహ,భాస్కర్,నవీన్, గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఐజి ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. కొత్తకోట సీఐ.రాంబాబు , వనపర్తి సీఐ. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్.నరేష్, పెబ్బేరు ఎస్సై.హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై.రామకృష్ణ ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బాలికల గురుకులంలో విషాదం

- రెయిలింగ్ పై నుండి జారీ పడి విద్యార్థిని మృతి





**జహీరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి)** : బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో ప్రమాదవశాత్తు రైలింగ్ పై నుండి జారిపడి శనివారం రాత్రి బాలిక మృతి చెందింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షాదిహా మెహరీన్ (14) రెండవ అంతస్తు మెట్ల రైలింగ్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడింది. గుర్తించిన గురుకులం సిబ్బంది హుటాహుటిన జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ పరీక్షించిన అనంతరం ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి లేదా హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సిందిగా సూచించారు. అనంతరం సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు స్కానింగ్ నిర్వహించి, స్కానింగ్ రిపోర్ట్ ని పరిశీలించిన వైద్యులు అక్కడినుండి గాంధీ ఆస్పత్రికి రెఫర్ చేయడం జరిగింది. గాంధి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్థరాత్రి మృతి చెందింది. మృతి చెందిన విద్యార్థి స్వస్థలం జహీరాబాద్ పట్టణంలోని జమాల్ కాలనీ. రాత్రి భోజనం ముగించుకొని నమాజు చేసినా అనంతరం స్టడీ అవర్ పూర్తిచేసుకుని పైకి గురుకులంలోని రెండవ అంతస్తుకు వెళ్లి వస్తుండంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న చిరాగ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక పర్యవేక్షణ

- ప్రత్యేకంగా అధికారిని నియమించాలనే యోచన
- ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదన



**హైదరాబాద్ (జనంసాక్షి)** : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం (పీఎం పోషణ్)పై పర్యవేక్షణ పెంచాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. తరచూ విద్యార్థులు కలుషిత ఆహారం బారినపడి ఆసుపత్రుల పాలవుతుండటం... వంట మహిళల బిల్లులు సకాలంలో అందడం లేదన్న విమర్శల నేపథ్యంలో ఆ పథకం అమలుకు ప్రత్యేకంగా అధికారిని నియమించాలని విద్యాశాఖ సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చింది. అదనపు సంచాలకుని (ఏడీ) పోస్టును సృష్టించి.. మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించింది.రాష్ట్రంలో దాదాపు 26,519 ప్రభుత్వ పాఠశాలల్లో.. 17 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ పథకంలో వంట ఖర్చుల బిల్లులు, 50 వేల మంది వంట మహిళలకు గౌరవ వేతనాల చెల్లింపు, సన్న బియ్యం సరఫరా విషయంలో పౌరసరఫరాల శాఖతో సమన్వయం తదితర పనులను ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టరే పర్యవేక్షిస్తున్నారు. పెరుగుతున్న సమస్యల నేపథ్యంలో.. ఈ పథకం పర్యవేక్షణకు అదనపు సంచాలకుని పోస్టును సృష్టించి.. ఆ అధికారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదించింది. ప్రస్తుతం విద్యార్థులకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లకు రూ.5 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుండగా.. ఆ మొత్తాన్ని సైతం రూ.6కు పెంచాలని కసరత్తు చేస్తోంది.

### 495 కేజీబీవీలకు హెచ్ఎం స్థాయి అధికారే కోఆర్డినేటర్

తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలో 35 గురుకులాలు, 20 వేల మంది విద్యార్థులు ఉన్నారు. దానికి కార్యదర్శిగా అదనపు సంచాలకుడు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా బాలికల చదువు కోసం ఏర్పాటైన 495 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) 1.25 లక్షల మంది విద్యార్థినులు చదువుతున్నా.. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి లేరు. సమగ్ర శిక్షా ప్రాజెక్టు కింద ఆ విద్యాలయాలు కొనసాగుతున్నాయి. ఆ పథకం అమలుకు అదనపు, సంయుక్త డైరెక్టర్లు ఉన్నా వారి విధుల్లో కేజీబీవీలు ఒక భాగం మాత్రమే. ఈ క్రమంలో రాష్ట్రస్థాయిలో కేజీబీవీల కోఆర్డినేటర్గా ప్రస్తుతం ప్రధానోపాధ్యాయురాలి స్థాయి అధికారిణి వ్యవహరిస్తున్నారు. దీంతో కేజీబీవీలకు సైతం కార్యదర్శిని నియమించేందుకు కొత్తగా అదనపు సంచాలకుని పోస్టును మంజూరు చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదించింది.

# నేడు జిల్లా కేంద్రాల్లో నిరసనలు

- మార్కెట్ పాలసీ పత్రాల దగ్ధం
- పోస్టర్ ఆవిష్కరణలో యస్‌కెఎం నాయకుల పిలుపు



**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి)** : యస్ కె యం జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, మార్కెట్ పాలసీ పత్రాల దగ్ధం, జిల్లా కలెక్టర్ లో ద్వారా రాష్ట్ర పతికి వినతి పత్రం ఇవ్వాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు టీ సాగర్, పశ్య పద్మ, వి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు మరియు వేదికలతో రైతులతో సంప్రదింపులు జరపాలని,రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేత, బాష్పవాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతం బుద్ధ నగర్‌లోని లక్సర్ జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయాలని, తప్పుడు అభియోగాలను ఉపసంహరించుకోవాలని కోరారు. వారిపై హత్యాయత్నం, కుట్రకు బాధ్యులైన పోలీసు కమిషనర్ లక్ష్మీ సింగ్, ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవడంతో సహా, జాతీయ వ్యవసాయ మార్కెట్‌విధానం, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేషనల్ కో ఆపరేషన్ పాలసీ ను ఉపసంహరించుకోవాలని, ఎమ్మెస్పీ, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణ, ఎల్ఏఆర్ఆర్ చట్టం 2013 అమలుపై రైతుల నిజమైన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను ఆమోదించాలని కోరారు. 2021 డిసెంబర్ 9న సంయుక్త కిసాన్ మోర్చాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఎన్డీయే 2 ప్రభుత్వం నిర్లజ్జగా ఉల్లంఘించింది, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని, పోరాటాలపై రైతు సంఘాలతో చర్చలు జరపడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సిద్ధంగా లేరని తెలిపారు. శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ ఫిరంగులు మరియు వందలాది మంది రైతులను జైళ్లలో పెట్టడం ద్వారా పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా-గ్రేటర్ నోయిడాలోని శంబు, ఖనూరి సరిహద్దుల్లో రైతుల పోరాటాలను క్రూరంగా అణిచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది అత్యంత దురదృష్టకరమని తెలిపారు. పంజాబ్, హర్యానాలోని ఏపీఎంసీ మార్కెట్‌లలో పంటల సేకరణను అడ్డుకోవడానికి గత రెండేళ్లలో ప్రయత్నాలు చేస్తున్నారని, ఆహార సబ్సిడీపై నగదు బదిలీని ప్రోత్సహించడం ద్వారా ఎఫ్‌సీఐని నిర్వీర్యం చేయడం, ఆహార సబ్సిడీని, ఎరువుల సబ్సిడీని గత మూడు వరుస సంవత్సరాలలో తగ్గించిందని, కార్పోరేట్ శక్తులు భారతదేశంలోని శ్రామిక ప్రజలను సవాలు చేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే సేవ చేసేందుకు పూనుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, లెల్లెల బాలకృష్ణ, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, దేవరాం తదితరులు పాల్గొన్నారు.

# చేపలకు ఆహారంగా కోళ్ల వ్యర్థాలు

- వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు
- ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టించుకోని అధికారులు





**అచ్చంపేట డిసెంబర్ 22 (జనంసాక్షి)** : నియోజకవర్గ పరిధిలోని బల్మూరు బల్మూరు మండలం తుమ్మలపేట గ్రామంలో అనధికారకంగా చేపల చెరువులో నిర్వహించి చేపల పెంపకానికి కోళ్ల వ్యక్తులను ఉపయోగిస్తూ ఇటు జనం.. ఆరోగ్యం...అటు పర్యావరణానికి ముప్పువాటిల్లే ప్రమాదాన్ని తీసుకొచ్చారు కొవిడ్ తర్వాత ప్రతి ఒక్కరూ పోషక విలువలున్న ఆహారానికి పెద్దపీట వేస్తున్నారు. అందునా మాంసాహార ప్రియులైతే చికెన్, మటన్‌తోపాటు చేపలపై మక్కువ చూపుతున్నారు. ఇలాంటి . చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలను నిల్వ ఉంచడం వల్ల వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్నవారు పలు వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయి. అలాగే భూగర్భ జలాలు కలుషితమై పర్యావరణానికి నష్టం కలుగజేస్తున్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని గత రాష్ట్ర ప్రభుత్వాలు కోళ్ల వ్యర్థాలను చెరువుల్లోని చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ చాలా ఏళ్లుగా కోళ్ల వ్యర్థాల వ్యాపారం బాగా పుంజుకుంది. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులపాటు నిల్వ ఉంచిన కోళ్ల వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతోంది. వ్యర్థాలను తీసుకెళ్లే వాహనాలు వెళ్లిన మార్గాల్లో కనీసం 10-20 నిమిషాలవరకు భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

### వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు.

చికెన్ దుకాణదారులు మొదట్లో కోళ్ల వ్యర్థాలను వృథాగానే పడేసేవారు. దీనిపై కొందరి స్వార్థపరుల కన్ను పడింది. అంతే ఇంకేముందు ఈ వ్యర్థాలతోనే వ్యాపారం మొదలు పెట్టారు. ఎక్కువగా వ్యర్థాలు వచ్చే చికెన్ దుకాణాల వద్ద ప్రత్యేకంగా ప్లాస్టిక్ డ్రమ్ములను సైతం ఏర్పాటు చేశారు. అయితే కొందరు చికెన్ దుకాణదారులు వ్యర్థాలను ఈ డ్రమ్ముల్లో వేయకపోవడంతో కిలోకు రూ.5-10వరకు లేదా డ్రమ్ముకి ఓ రేటు ఇస్తామని చెప్పారు. అంతే వ్యాపారులు సైతం వ్యర్థాలను భద్రపరిచి మరీ సంబంధిత వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన వ్యర్థాలను వాహనాల్లో తరలించి చేపల పెంపకం దారులకు కిలో రూ.15 నుండి రూ. 20 వరకు విక్రయిస్తున్నారు.

### టన్నుల కొద్దీ తరలింపు...

అచ్చంపేట పట్టణంతోపాటు వివిధ మండలాలు గ్రామాల్లో ఉన్న చికెన్ దుకాణాల నుంచి కూడా కోళ్ల వ్యర్థాలను సేకరిస్తున్నారు. సాధారణ రోజుల్లో 20 టన్నుల వరకు కోళ్ల వ్యర్థాలను చెరువులకు తరలిస్తున్నారు. ఆదివారం చికెన్ వినియోగం ఎక్కువగా ఉండటంతో ఆ రోజుతోపాటు మరుసటి రోజుకి సుమారు 50 టన్నులకుపైగా కోళ్ల వ్యర్థాలను సేకరించి చెరువులకు తరలిస్తున్నారు. ఒక్క అచ్చంపేట పరిధిలోనే సగటున రోజుకు 10 టన్నుల కోళ్ల వ్యర్థాలు తరలిపోతున్నాయంటే ఈ వ్యాపారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

### ఎందుకు ఈ వ్యర్థాలను వాడుతున్నారంటే..

కోళ్ల వ్యర్థాలను తినడం వల్ల చేపలు త్వరగా బరువు పెరగడంతోపాటు మేత ఖర్చు కూడా తగ్గుతుంది. సాధారణంగా చేపలకు ఆహారంగా తవుడు, సోయాబీన్ వంటి వాటితో ఉత్పత్తి చేసిన మేతను వాడతారు. ఈ మేత మార్కెట్‌లో కిలో రూ. 50 వరకు ఉంటుంది. కిలో చేపను పెంచడానికి సుమారు రూ. 100కిపైగా ఖర్చవుతుంది. కానీ ఆరోగ్యవంతమైన చేపలు ఈ ఆహారంతో అందుబాటులోకి వస్తాయి. అదే కోళ్ల వ్యర్థాలతో కిలో చేపను పెంచేందుకు రూ.30లోపే ఖర్చవుతుండటం, త్వరగా చేపలు బరువు పెరుగుతుండటంతో వీటిపైనే కొందరు పెంపకందారులు దృష్టిసారిస్తున్నారు. అయితే ఈ చేపలను తినేవారు అనేక వ్యాధుల బారినపడతారనే విషయాన్ని వారు గ్రహించలేక పోతున్నారు.

### నల్లమలలో జోరందుకున్న వ్యాపారం...

కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం నల్లమల్లలో జోరు అందుకుంది. బలుమూరు మండలం తుమ్మన్ పేట గ్రామంలో అనధికారికంగా చేపల చెరువులను ఏర్పాటు చేశారు అందులో కోళ్ల వ్యర్థాలతో చేపలను పెంచుతున్నారు. ఈ తతంగం అంతా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడితే గరిష్టంగా రూ.50వేల వరకు జరిమానా విధించే అధికారం మత్స్యశాఖ అధికారులకు ఉంది. రెండోసారి కూడా ఇదే తప్పు చేస్తే సాగుదారుల లైసెన్సు రద్దుచేసి, సరకు స్వాధీనం చేసుకుంటారు. ఇకనైనా మత్స్యశాఖ అధికారులు కోళ్లవ్యర్థాలు వాడే వారిపై నిఘా పెంచి తగు చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అనర్థాలు....

కోళ్ల వ్యర్థాలతో పెంచిన చేపలను తినడం ఆరోగ్యానికి హానికరం. కాలేయ, జీర్ణకోశ సమస్యలతోపాటు పేగులో పుండ్లు, గ్యాస్ట్రిక్, మలబద్ధకం, ఫైల్స్, చర్మ వ్యాధులు వంటివి తలెత్తుతాయి. మహిళలకు నెలసరి, పలు రకాల క్యాన్సర్ సమస్యలు వస్తాయి. వీటిని తిన్న చిన్నారులైతే త్వరగా అనారోగ్యం బారిన పడతారు. పైగా కోళ్ల వ్యర్థాలు ఉపయోగించే లేదా నిల్వచేసే పరిసర ప్రాంతాలు పూర్తిగా వైరస్‌తో నిండి పర్యావరణానికి ముప్పు కలిగేలా తయారవుతుంది. అక్కడి గాలి కూడా ప్రమాదకరంగా మారుతుంది. ఈ గాలిని పీల్చేవారు త్వరగా వ్యాధుల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు పై విషయ పై ఫిషరీస్ ఏడి రజిని వివరణ కోరగా రెండు నెలల క్రితమే బదిలీపై ఇక్కడికి వచ్చానని అనుమతులు ఉన్నాయో లేవో నాకు తెలియదని కోళ్ల వ్యర్థాలు వేసి చేపలను పెంచుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ వారు తెలిపారు.

# రాష్టాభివృద్ధికి వెన్నుముక సింగరేణి

- సింగరేణియులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)**

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

## అమెరికా నిప్పుతో ఆటలాడుతోంది

ఈ సాయం అందించనున్నట్లు బ్కెడెన్ తెలిపారు.గత కొన్నాళ్లుగా త్కెవాన్, చ్కెనా మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. త్కెవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చ్కెనా దూకుడు పెంచింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను త్కెవాన్ చుట్టుపక్కల మోహరించడంతో పాటు జలసంధిలో సైనిక కార్యకలాపాలను పెంచింది. త్కెవాన్ అధ్యక్షుడు 'లాయ్ చింగ్ తె' అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించడం సైతం బీజింగ్‌కు ఆగ్రహం కలిగించింది. ఈ నేపథ్యంలో త్కెవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అమెరికా రక్షణ సాయం చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి.


## పదవ తరగతి ఒరిజినల్ మెమో పోయినది

**నేను అనగా సిద్దాపురం జంగయ్య తండ్రి సిద్దాపురం ముత్తయ్య, గ్రామం తిరుగండ్లపల్లి, మండలం మర్రిగూడ, నల్లగొండ జిల్లా, పదవ తరగతి ఒరిజినల్ మెమో నెంబర్ 01804404, హాల్ టికెట్ నెంబర్ 0491688 నెంబర్ గల పదవ తరగతి ఒరిజినల్ మెమో తేదీ12-11-2024 నాడు తిరుగండ్లపల్లి నుండి హైదరాబాద్ బస్సులో వెళ్లే క్రమంలో బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు ఈ కింది ఫోన్ నెంబర్లకు7729072867కు తెలుపగలరు.**

# స్మృతి సాహిత్యంలో అపురూపం అనురాగ దీపం




60 ఏళ్ల అన్యోన్య దాంపత్యానికి మారుపేరై నిలిచి అనారోగ్య కారణంతో తన జీవితం నుండి మృత్యు ఒడిలోకి వెళ్లిన తన ప్రేమమూర్తిని సహచరిని తలుచుకుంటూ అంపశయ్య నవీన్ రాసిన విశిష్ట నవలే అనురాగ దీపం. జనగామ జిల్లా వావిలాలకు చెందిన నవీన్ కు సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన అనసూయ కుటుంబానికి చిన్నప్పటి నుండే బాంధవ్యం ఉంది. మేనమామకు బిడ్డ పుట్టగానే అందరూ బావవరుసైన నవీన్ ను నీకు పెళ్ళాం పుట్టింది రా అంటూ ఆటపట్టించేవారు. అనుకోకుండా నవీనే ఆ అమ్మాయికి అనసూయ అంటూ పేరు పెట్టడం చివరకు అందరూ అనుకున్నట్లుగానే 17/5/1962న వారి పెళ్లి కూడా జరగడం విశేషం. అనసూయ బాల్యంలోనే తల్లిని కోల్పోవడం వల్ల వావిలాలలోని మేనమామలు అందరూ ఆమెను అల్లారుముద్దుగా పెంచారు. వ్యవసాయ ఆధారిత కుటుంబం నుండి వచ్చింది కనుక అటు వ్యవసాయ సంబంధిత పనులను ఇటు ఇంటి పనులను చక్కబెట్టుకోవడంలో నేర్పరురాలయింది. ఆమె ఉన్నత విద్యావంతురాలు కాకపోయినా ఉత్తమ వివేకవంతురాలు. సమస్యల్ని అర్థం చేసుకోవడం లోనూ విశ్లేషించడంలోనూ పరిష్కరించడంలోనూ తనదైన ముద్ర ఉండేది. ముఖ్యంగా భర్త అయిన నవీన్ ఉన్నత విద్యావంతుడు, లెక్చరర్, మరియు రచయిత కావడం వల్ల అతను రాసిన ప్రతి నవలకు, కథకు ఆమె మొదటి శ్రోత అయింది. కొన్నిసార్లు పాత్రల్లో భాగస్వామి అయింది. దాంతో ఆమెలో నిశిత పరిశీలన, విమర్శన దృష్టి కూడా ఉన్నట్లు తెలుస్తుంది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాధారణ గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే ఉన్నతంగా ఉత్తమంగా ఆలోచించేది. తను కన్న పిల్లలే కాకుండా తన ఇంట్లో చిన్న చిన్న పనులు చేసి పెడుతుండే మద్దిరాలకు చెందిన రజాక్ కొడుకైన సతీష్ తో ఆడుకుంటూ అనసూయమ్మ గారి ఆదరణతో ఉన్నత విద్యావంతుడై లెక్చరర్ కావడం వెనక ఆమె కృషి, ప్రోత్సాహము ఉన్నాయి ఇది ఆమె గొప్పతనాన్ని వ్యక్తీకరిస్తుంది. నవీన్ రాసిన అంత స్రవంతి నవలకు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఉత్తమ నవలా పురస్కారం లభిస్తే అందులో కథానాయక అయిన రజని పాత్రలో ప్రచ్ఛన్నంగా ఉన్నది అనసూయ గారు అంటే అతిశయోక్తి కాదు. నవీన్ రాసిన అంపశయ్య, ముళ్ళ పోదలు అంత స్రవంతి ఏ విధంగానైతే ట్రైలాగ్ నవల లో తెలంగాణ సామాజిక జీవన చిత్రాన్ని విశ్లేషిస్తూ నవీన్ రాసిన కాలరేఖలు, చెదిరిన స్వప్నాలు, బాంధ వ్యాలు అన్న నవలలు కూడా ట్రైలాగ్ నవలలే. ముఖ్యంగా 2004లో నవీన్ రాసిన కాలరేఖలు నవలకు కేంద్ర సాహిత్య అకాడ మీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అమెరికాలోని ఆటావారు నవీన్ ను ఆహ్వానించినప్పుడు వెళ్తూ విమానా శ్రయంలో భార్యను తలుచుకుంటూ నాకు దుఃఖం వచ్చింది. నాతో అనసూయ వస్తే ఈ దిగులు ఉండేది కాదు అన్న మాటలు వారి పరస్పర ప్రేమాభిమానాలకు గుర్తుగా చెప్పవచ్చు. పువ్వు నుండి పరిమళాన్ని వేరు చేయలేం కదా అది వారి అన్యోన్య అనురాగ దాంపత్యం. నవీన్ వెంట ఆమె రాష్ట్రంలోనూ దేశంలోనూ పలు ప్రదేశాలు సందర్శించింది. అక్కడ ఏర్పడ్డ పరిచయాలు వారి జీవితంలో అనుబం ధాలుగా నిలిచిపోయాయి. ముఖ్యంగా ఎక్కడైనా వరదలు వచ్చి భారీగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిందంటే వాళ్లకు ఏదైనా సహా యం చేద్దాం అనేది. నిరాశ్రయులైన వారికోసం కొన్ని బట్టలు, జంపకానాలు కట్టుకోవడానికి కప్పుకోవటానికి తీసి పెట్టి అనాథ ఆశ్రమాలకు ఇచ్చి రమ్మనేది అనే ఆమె మాటలు ఉన్నంతలో సేవ ఆమె సామాజిక స్పృహకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మంచికి మరణం లేదు మరణానికి హృదయం లేదన్నట్టుగా ఇంత ఉత్తమురాలను విధి అనారోగ్య కారణంగా తేదీ 21/5/2023న తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో వారి పిల్లలు సతీష్, శశాంక్, స్వప్నలు ఆమెకు చేసిన సేవలు మరువలేనివి. జీవిత సహధర్మచారిణి దూరం కావడంతో నవీన్ రెక్క విరిగిన పక్షిలా విలవిలలాడాడు. అందుకే ఈ నవలను గూర్చి రాస్తూ నేను ఇంకులో నా కన్నీళ్లను రంగరించి రాశాను. ఇదివరకు రాసిందంతా ఒక ఎత్తైతే ఈ రచన ఒక్కటే ఒక ఎత్తు. ఇది నా అంతరంగాన్ని చీల్చుకొని వచ్చిన రచన. నాలోని ప్రతి అణువు ఈ రచనలో అక్షర రూపంలో ఉంది అన్న మాటలు అక్షరసత్యాలు. 365 పుటలు గల అనురాగ దీపం స్మృతి సాహిత్యం లో ఒక మైలురాయి అని చెప్పవచ్చు.



డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
9989148305

# సింగరేణికి 135 ఏండ్లు!

*సింగరేణి కి 135 ఏండ్లు వచ్చాయి. సింగరేణి దేశంలోనే మొట్ట మొదటి ప్రభుత్వ రంగ సంస్థ! దేశం కు స్వతంత్రం రాక ముందు నుంచే సింగరేణి ప్రభుత్వ రంగం లో ఉన్నది.మరో 100 ఏండ్ల కు సరిపడా నిక్షేపాలు ఉన్నాయి.10 వేల మిలయన్ టన్నులకు పైగా ఇప్పటికే గోదావరి తీరం లో గుర్తించిన నల్ల బంగారం ఉన్నది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఇప్పుడు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలు వల్ల సంస్థ భవిష్యత్తుకు ప్రమాదం వచ్చి పడింది.మళ్ళీ అస్తిత్వం కోసం,ప్రభుత్వ రంగంలో నిల దొక్కు కోవడం కోసం యూనియన్లకు,రాజకీయ పార్టీలకు అతీతంగా పోరు బాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది.ఎన్నో కష్టాలు,ఒడి దుడుకులు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడి కార్మికుల,అధికారుల సమిష్టి కృషి తో నిల దొక్కుకున్న ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి...కేంద్రం విధానాల వల్ల ప్రైవేటీకరణ కు గురి కాకుండా ఉద్యమిస్తున్న త్యాగాల నల్ల నేల..ఇప్పుడు మా బ్లాకులు మాకు కావాలని,భవిష్యత్తు తరాలకోసం ఆరాట పడుతున్న పరిస్థితి ఉన్నది.*

***మా బొగ్గు మీద మా హక్కు మాత్రమే ఉంది.***

మా బొగ్గు మీద మాకు హక్కు ఉంది. ఇందులో తేరా జులుం క్యారే అంటూ కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నది! ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులు ముందు వరుసలో నిలబడ్డారు.తెలంగాణ కోసం 42 రోజులు సమ్మె చేసారు.నోయిడా దాక సమ్మె ప్రభావం చూపినారు.సీఎం కెసిఆర్ అరెస్ట్ కు స్పందించి విధులు భాహిష్కరించారు.శ్రీకాంత చారి ఆత్మహత్య కు స్పందించి తల్ల డిల్లిపోయిన నేల ఇది.విధులు అప్పుడు బహిష్కరించారు కార్మికులు.ఇప్పుడు భవిష్యత్తు కోసం పోరాడుతున్నారు. దేశంలోనే ప్రభుత్వరంగంలో మొట్టమొదటి ప్రభుత్వరంగ సంస్థగా సింగరేణి ఆవిర్భవించింది. దేశానికి స్వాతంత్రం రాకముందు నుంచే సింగరేణి ప్రభుత్వరంగంలో ఉన్నది. 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిన సింగరేణికి 134 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. 1920 డిసెంబరు 23న సింగరేణి లిమిటెడ్ కంపెనీగా మారింది. రాష్ట్రం51 శాతం.. కేంద్రం 49 శాతం వాటా తో సంస్థ పబ్లిక్ సెక్టార్ గాఉంది. బ్రిటీష్ కాలం నాటి నుంచే సింగరేణి ప్రభుత్వరంగంలో కొనసాగుతూ వస్తున్నది. 1990 దశకంలో రెండు సార్లు బీఐఎఫ్ఆర్ లోనికి వెళ్లి దాదాపు ఖాయిలా జాబితాలో పడి బయటకు వచ్చిన మొట్టమొదటి ప్రభుత్వ రంగసంస్థ సింగరేణి ఒక్కటే. ఈ సంవత్సరం డిసెంబరు 23 నాటికి 135 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం ఇది. బొగ్గు తవ్వకాలు ప్రారంభించినప్పటి నుంచి 2022 నాటికి సింగరేణి 133సం వత్సరాలలో అంటే 13 దశాబ్దాలలో 1550 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. ఐతే గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఇందులో తెలంగాణ ఏర్పడిన తర్వాత 450 మిలియన్ టన్నుల కు పైగా బొగ్గును ఉత్పత్తి చేసింది.. డిసెంబరు 23న సింగరేణి తన 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. లిమిటెడ్ కంపెనీగా మారిననాటి నుంచి ఆవిర్భావ దినోత్సవాన్ని లెక్కలోకి తీసుకున్నారు






ఎండీ మునీర్
సీనియర్
జర్నలిస్ట్,విశ్లేషకులు
9951865223

### 1998 నుంచి లాభాల్లోకి!

సంస్థ నష్టాల నుంచి బయట పడి 1998 నుంచి లాభాల్లోకి వచ్చింది. సింగరేణి 2001–02 నుంచి కార్మికులకు తన నికర లాభాల నుంచి వాటా బోనసు ను కార్మికులకు చెల్లిస్తూ వస్తోంది. భారతదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలలో ఎక్కడా కూడా లాభాలలో వాటా బోనస్ ను ఉద్యోగులకు పంచి ఇస్తున్న సంస్థ లేదు. సింగరేణిలో మాత్రమే రెండున్నర దశాబ్దాలుగా కార్మికులు లాభాలలో వాటా బోనసును పొందుతున్నారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ను కూడా అనారోగ్యంగా ఉన్న కార్మికుల ఇన్ వ్యాలిడేషన్ అనంతరం రెండు సంవత్సరాల మిగులు సర్వీసు నిబంధనతో మేరకు కొనసాగిస్తున్నారు. కోల్ ఇండియాకు అదనంగా సింగరేణిలో పలు సౌకర్యాలను యాజమాన్యం కల్పించడం జరిగింది. కార్మికులకు ఇన్ కం ట్యాక్స్ మాఫీ చేయాలని, అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అంటే అతిశయోక్తి కాదు.అయినా కేంద్రం స్పందన లేదు.కనీసం స్లాబ్ కూడా పెరగలేదు..తెలంగాణ ఏర్పాటు అనంతరం సింగరేణి చరిత్రలోనే ఆల్ టైమ్ రికార్డులతో సంస్థ దూసుకువెళ్తున్నది. ఇతర రాష్ట్రాలలోనూ బొగ్గగనులను తీసుకొని తవ్వకాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### నైని నుంచి ఏటా 10 మిలయన్ టన్నులు!

ఒడిస్సా రాష్ట్రం లోని' నైనీ, బొగ్గు బ్లాక్ ను గతంలో తీసుకున్నారు. ఈ గని నుంచి ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 'నైనీ 'బొగ్గు బ్లాకు నుంచి 2025 జనవరి నుంచి ఉత్పత్తి చేసే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు..దీని జీవిత కాలం 35 ఏండ్లు కాగా ప్రతీ ఏడు 1000 కోట్ల దాక లాభాలు ఉంటాయి.400 కోట్ల దాక ఏటా ఒడిశా రాష్ట్రానికి రెవెన్యూ వస్తుంది.అయితే ఈ గని సరి అయిన ప్లానింగ్ లేక ఇంకా ఇంకా ప్రారంభం కాలేదు. సింగరేణి స్వంతంగా మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేసిన 1200ల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు నుంచి రాష్ట్రానికి విద్యుత్తును అందిస్తూ 50 శాతం రాష్ట్ర విద్యుత్ అవసరాలను సంస్థ తీరుస్తున్నది. దీని వల్ల సంస్థకు ప్రతి సంవత్సరం నాలుగు వందల కోట్ల రూపాయల లాభాలు వస్తున్నాయి. సోలార్ విద్యుత్ రంగంలోనూ అడుగు పెట్టి 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఇప్పటికే సగం వరకు వరకు సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతోంది. మరో 800 థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి రంగం సిద్ధం చేసారు. డిపెండెంటు, ఇతర మొత్తంగా 9 వేల వరకు ఉద్యోగాలను సింగరేణి గడిచిన 10సంవత్సరాలలో యువతకు కల్పించడం జరిగింది. సింగరేణికి మరో 150 సంవత్సరాల భవిష్యత్తు ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో గోదావరి తీరంలో విస్తరించి ఉన్న సింగరేణికి సబంధించిన బొగ్గు అన్వేషణ విభాగం గుర్తించిన బొగ్గు నిక్షేపాలు 10 వేల మిలియన్ టన్నులకు పైగా ఉన్నాయి. సింగరేణి సిద్ధం చేసుకున్న 50 బొగ్గు బ్లాక్ లు ఇటు తెలంగాణ అటు భద్రాచలం ను తాకుతూ చింతల పూడి ప్రాంతంలో 18 బ్లాక్ లు ఉన్నాయి. 135వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సింగరేణి భవిష్యత్తు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి అమలు చేస్తున్న ప్రైవేటీకరణ చట్టం నేపథ్యంలో ప్రైవేటు మల్టీ నేషనల్స్ తో కలిసి ఫీజులు చెల్లించి వేలంలో పాల్గొంటే తప్ప కొత్త బొగ్గుబ్లాకులు సింగరేణికి కేటాయించే పరిస్థితి లేదు. బొగ్గు బ్లాకుల కోసం కార్మికులు గత రెండేండ్ల క్రితం 72 గంటల సమ్మె కూడా చేసారు. పార్లమెంట్ లో ఎంపీ లు అడిగారు.కేంద్రం మాత్రం వేలంలో పాల్గొనాల్సిందే అంటున్నది.పోరు, డిమాండ్ ఇంకా కొనసాగుతూనే ఉంది.ఇటీవల బొగ్గు బ్లాక్ లకోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రశ్న కూడ వేసి, సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కోరారు.

### సీఎం సీరియస్‌గా తీసుకోవాలి!

ఈ విషయాన్ని ఈ ప్రాంతలో కొత్తగా ఎంపికైన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సైతం సీరియస్ గా తీసుకుంటే తప్ప సంస్థ భవిష్యత్తు కొంత ఇరకాటంలో పడినట్లే... వాస్తవానికి సింగరేణి అంటే తెలంగా ణకు గుండెకాయ లాంటిది. వేలాది మందికి భవిష్యత్తులో ఉపాధి కల్పించే తల్లిలాంటిది. అలాంటి సంస్థను ప్రభుత్వరంగంలో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచి ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణిలో కార్మిక సంఘాలకు కూడా దశబ్దాల పోరాట చరిత్ర ఉంది.

### సింగరేణి దశబ్దాల పోరు చరిత్ర!

హక్కుల కోసం 1936లో ఉబాసిలాల్ ఫాసి అనే కార్మికుడి నేతృత్వంలో 13 రోజులు సమ్మె జరిగిన దాఖలాలున్నాయి. 1945 నుంచి కార్మిక సంఘాల కార్యకలాపాలు, పోరాటాలు కొనసాగుతున్నాయి. ఎన్ని సింగరేణిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు జరగకుంటే ఇంత అభివృద్ధి, సంక్షేమం భవిష్యత్తులో ప్రశ్నార్థకం అవుతందంటే అతిశయోక్తి కాదు.కొత్త బొగ్గు బ్లాక్‌ల విషయంలో సీరియస్ గా ఆలోచించాలి. ఉన్న పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి ఎలా సంస్థను కాపాడుకోవాలి అనే విషయం మీద యోచించి నిర్ణయాలు తీసుకోవాలి.కేంద్రం లో తెచ్చిన కొత్త చట్టం వల్ల కలుగుతున్న భారీ నష్టం గురించి అందరికి తెలియాలి.సింగరేణి లాభాల లో ఉంది నిజమే..సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు కాక క్యాష్ రిచ్ కంపెనీ కాలేక పోతున్నది.. కేవలం పేపర్ పై నే లాభాలు కనిపిస్తున్నాయి.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఎలాగూ బడ్జెటరీ మద్దతు లేదు.కనీసం బొగ్గు విద్యుత్ సరఫరా చేసిన మొత్తం బకాయిలు30 వేల కోట్లు దాటాయి,9 వేల కోట్ల వాటిని వసూలు చేయాలి. రాష్ట్రం చెల్లించాల్సిన బకాయిలను, రాష్ట్రం చెల్లించకుంటే ఎట్లా..ఆ దిదాకా ప్రస్తుత సీఎండీ ఎన్. బలరాం వసూలు చేసారు, అంటున్నారు.ఆ దిశన మిగిలిన మొత్తం ముందుకు వెళ్ళాలి...అందుకు తెలంగాణ ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధి నిజాయితీ తో కృషి చేయాలి.. మన బొగ్గు బ్లాక్లను మనం దక్కించు కోకుంటే సంస్థ భవిష్యత్తు ఇరకాటం లో పడుతుంది.భవిష్యత్ తరాలు క్షమించవు! రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాసారు.పీఎం మోడీని కలిశారు.ఇప్పుడు మరోసారి అసెంబ్లీ లోనూ తీర్మానం చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి ఇందుకు పూనుకోవాలి.. ఛలో భాయ్ సింగరేణి కో బచాలెంగే!సీఎండీ బలరాం జీ సంస్థ ఆల్ది బెస్ట్!

# సహజ వనరులపై ప్రజలకుంది బాధ్యత

డిసెంబర్ 18న ఆదివాసీ రచయితల, కళాకారుల ఐక్య వేదిక (బస్తర్ – గడ్చిరోలి) నుండి కురుసం శంకర్ పేరుతో ఆంధ్రజ్యోతిలో "మీ కోసం ఆదివాసులు నిర్వాసితులు కావాలనే వ్యాసం వచ్చింది" ఆ వ్యాసంలో తన ఆవేదనను వెలిబుచ్చి బుద్ధిజీవులను ఆలోచించమని చెబుతున్నాడు. అంతకు ముందు కూడా 2021లో సిలింగేర్ ప్రాంతంలో పేసా చట్టానికి (1996) చట్టాన్ని ఉల్లంఘిస్తూ సాయుధ బలగాల క్యాంపును వ్యతిరేకిస్తూ నడిచిన ఉద్యమంలో ఏర్పడిన మూలవాసి బచావో మంచ్ కూడా నేడు నిషేధానికి గురై ఉంది. దాని నాయకులుగా రఘుమిడియామి హైదరాబాదులోని ప్రముఖ పత్రికలతో సంభాషిస్తూ ఆదివాసుల పోరాటం గురించి మాట్లాడుతూ "మా పోరాటం మా కోసమే కాదు ఈ దేశ వనరులను కాపాడుకునేందుకు చేస్తున్నది" అంటూనే ఈ దేశ వనరులను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఆదివాసులదే కాదు మిగతా దేశ ప్రజలపై ఉందని కూడా తెలియజేస్తూ ఈ సహజ వనరులను కాపాడడానికి రెండు దశాబ్దాలుగా మా జీవితాలు ఎంత విధ్వంసానికి గురవుతున్నామో, ఎటువంటి హత్యాకాండలకు బలౌతున్నామో మీరందరు తెలుసుకోవలసిన అవసరముందని చెప్పి మాట్లాడారు. ఆదివాసుల పక్షాన బీర్సాముండా, గుండాదర్, కొమరం భీంలు చేసిన పోరాటంతో భారత రాజ్యాంగం దేశంలోని ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ 1/70, 1996 పేసా చట్టం, 2006 అడవీ హక్కుల చట్టం తీసుకువచ్చింది. దీనికి మూలం దేశంలోని అభివృద్ధికి చాలా దూరంగా నివసిస్తున్న ప్రజలను అభివృద్ధికి దగ్గరగా తీసుకురావాలనేదే లక్ష్యం. కానీ వచ్చిన ప్రతి పాలకులు ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో వారి చట్టాలను ఎక్కడ కూడా అమలు జరపకుండా వారు చేస్తున్న ఉద్యమాల పట్ల పూర్తి అణచివేతనే కొనసాగిస్తున్నాయి. అందులో భాగంగానే రెండు దశాబ్దాలుగా ఆదివాసుల జీవితాలు ప్రభుత్వ బలగాలతో వేటాడబడుతున్నాయి. గత కొద్ది నెలలుగా మధ్యభారత దేశంలో ముఖ్యంగా చత్తీస్గఢ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆదివాసీల మీద అణచివేత కొనసాగుతున్నది. ఆదివాసీ గూడాల సమీపంలో వందలాది పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి ఆదివాసీ జీవితాలను ఆందోళనకు గురిచేస్తున్నది.

ఈ ఆదివాసీలపై నిర్బంధాన్ని మాట్లాడినందుకు సునీత పొట్టం అనే ఆదివాసీ, మూలవాసీ బవావో మంచ్ ఉ పాధ్యక్షురాలును రాయపూర్లో బలవంతంగా అరెస్టు చేశారు. అదే విధంగా 2021 నుంచి సిలింగేర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాయుధ బలగాల క్యాంపుకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ ఆధ్వర్యంలో నిరంతరంగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్ కౌంటర్ల విషయమై, ఆదివాసీలపై దాడుల విషయమై మూలవాసీ బచావో మంచ్కు చెందిన రఘుమిడియాను సోడిబీమాలు హైదరాబాదులో ఉన్నటువంటి ప్రధాన పత్రిక సంపాదకులతో మాట్లాడి తమ బాధలను వెలిబుచ్చారు. ఎంత మీడియా సహకరించలేని పరిస్థితిలో ఉన్నప్పటికి కొన్ని పత్రికలు ఆదివాసీల బాధలను వారిపై కొనసాగుతున్న రాజ్యహింసను ప్రముఖంగా ప్రచురించాయి. దాని విషయం కూడా చతీస్ ఘడ్ ప్రభుత్వం పోలీసులు మూలవాసి బచావో మంచ్ నాయకులపై తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎన్ కౌంటర్ చంపేస్తామని, ఎప్పటికీ బయటకు రాకుండా జైల్లోనే నిర్బంధించి ఉంచుతామని డైరెక్ట్ గా బెదిరిస్తున్నారు. ఆదివాసులందరూ మావోయిస్టులంటూ దుర్మార్గమైన ప్రచారం ఒక వైపు చేస్తున్నది ప్రభుత్వం. మరొక వైపు ఆదివాసీల హక్కుల కోసం వారి అణచివేతకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ పేరుతో మాట్లాడుతున్నందుకు వారి హత్యలను ప్రశ్నిస్తున్నందుకు అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధిస్తున్నది ప్రభుత్వం. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దు, వాళ్ళుకూడా ప్రశ్నించవద్దా? మరి వారి జీవనోపాధి హక్కుల గురించి ఎవరు బాధ్యత తీసుకుంటారు. ఇదే విధంగా సోనిసూరి అనే ఆదివాసీ హక్కుల కార్యకర్త గత రెండు దశాబ్దాలుగా ఆదివాసీల పక్షాన నిలబడ్డందుకు ఆమెపై అమలుకాని హింస లేదంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఆ మె జైలు నిర్బంధంలో ఉన్నప్పుడే భర్త చనిపోతే ఆఖరి చూపుకు కూడా నోచుకోలేని నిర్బంధాన్ని అమలు చేసింది. నేడు కూడా ఆదివాసీ యువత తమ హక్కుల కోసం మూలవాసీ బచావో మంచ్ పేరుతో మిలిట్రీ క్యాంపులక వ్యతిరేకంగా దీర్ఘకాలంగా ఉద్యమించినప్పటికి వారిపై అణచివేతే తప్ప వారికి న్యాయం అందడం లేదు. దీన్ని ప్రజలుగా ప్రజాసంఘాలుగా మనందరం మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కగార్ మారణ కాండ కొనసాగుతూనే ఉంది. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల దోపిడి కోసం పనిచేస్తుంది. రాజ్యాంగం చట్టం మానవతా విలువలు ఏమోకానీ కనీసం ప్రజాస్వామ్య విలువలు కూడా ప్రభుత్వాలు అమలు జరపడం లేదు. ఆదివాసులు చేస్తున్న పోరాటం మన అందరికి చెందిన సహజ వనరులను కాపాడడం కోసం వారు దేశభక్తులుగా చేస్తున్న పోరాటం. మన ప్రభుత్వాలే దళారీలుగా మారి సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులకు సహజ వనరులను అప్పగించడం కోసం దాన్ని అడ్డుకుంటున్న ఆదివాసీలను హత్యాకాండకు గురిచేస్తున్నారు. ఆదివాసీ హక్కులను కాలరాయడమే కాకుండా తమ సమస్యల మీద శాంతియుతంగా చట్టబద్ధంగా పోరాడుతున్న ఆదివాసీ సంస్థలను, ఆదివాసీ హక్కుల కార్యకర్తలను తీవ్ర నిర్బంధాలకు గురి చేస్తున్నారు. 2009 లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్, నేడు 2024లో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల హత్యాకాండ నిరంతరాయంగా కొనసాగుతుంది. కంపెనీలతో జరిగిని ఎం.ఒ.యు. ఒప్పందాల వల్లనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరిగి ప్రజలను చంపైనా సరే వనరులను అప్పగించాలనే స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయి. ఎందుకు ఆదివాసీ పోరాటాలు న్యాయమైనవని మనం భావిస్తున్నా మంటే ఏవైతే ఆదివాసీ చట్టాలు సరిగ్గా అమలైతే ఈ ఒప్పందాలు జరిగేవి కావు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నందున ఆ ఉద్యమాలను అణచివేసేందుకు అనేక రకాల ఆపరేషన్లు రెండు దశాబ్దాలుగా కొనసాగిస్తున్నది. ఈ కాలంలో వేలాది మంది ఆదివాసీలు ఎన్కౌంటర్ పేరుతో హత్య గావించబడ్డారు. నేడు జనవరి 1,2024 న బీజాపూర్ జిల్లా ముగ్ధం గ్రామానికి చెందిన 6నెలల సోడి మంగ్లీతో మొదలైన హత్యాకాండ ఇప్పటికి సుమారు 275 వరకు హత్య గావించబడ్డారు. అందులో




భాగంగా ఫిబ్రవరి 2న జరిగిన ఎన్కౌంటర్లో కమలేష్, సోమ్డు కాల్చి చంపడ్డారు, మార్చి 19న కోళమార్క్ ఎన్ కౌంటర్లో నలుగురిని కాల్చి చంపారు. మార్చి 27న బీజాపూర్ జిల్లా చీపురుబట్టి ఎన్ కౌంటర్ 6గురిని కాల్చి చంపారు. ఏప్రిల్ 2న జరిగిన కోర్చేల్ ఎన్ కౌంటర్లో 13 మందిని కాల్చి చంపారు. ఏప్రిల్ 6 న బీజాపూర్ ఊసూరు కర్రెగుట్టలో ముగ్గురిని కాల్చి చంపారు. ఏప్రిల్ 16న జరిగిన ఎన్ కౌంటర్లో 29 మందిని కాల్చి చంపారు. ఇందులో 15 మంది మహిళలు, 14 మంది పురుషులు. ఏప్రిల్ 30న టేకమట్ట కాకూర్ దగ్గర 10 మందిని కాల్చి చంపారు. జూన్ 14న నారాయణపుర్లో జరిగిన ఎన్ కౌంటర్లో 8 మందిని కాల్చి చంపారు. సెప్టెంబర్ 3న దంతెవాడలో 9 మందిని కాల్చి చంపారు. అక్టోబర్ 5 న నెందూర్, తుత్తులే అటవీ ప్రాంతంలో 35 మందిని కాల్చి చంపారు. ఇందులో కూడా 13 మంది మహిళలు ఉన్నారు. నవంబర్ 21న సుక్మాలో జరిగిన ఎన్ కౌంటర్లో 10 మందిని కాల్చి చంపారు. ఇవే కాక సెప్టెంబర్ 5న తెలంగాణ లోని రఘునాథపాలెంలో 7గురిని కాల్చి చంపారు. డిసెంబర్ 1న 6గురికి విషం పెట్టి కాల్చి చంపారు. ఇలా ఇప్పటి వరకు 275 మంది వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ మారణకాండను కొనసాగించాయి. వారి జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్య రూపంలో కొనసాగిన పోరాటం లేకుండా చేస్తే ఆదివాసీలు ఏమి చేయాలి. ఆదివాసీ ఉద్యమాలను అణచివేస్తే ఆదివాసీలు సాయుధ పోరాటాన్ని అనుసరిస్తే అణచివేయడం సులువుగా ఉంటుందని ప్రజాస్వామికి పోరాటాలను నిషేధించింది. అయితే గాంధేయ పోరాటంలో జరిగిన పోరాటాలను నిషేధించి ఆదివాసీ సంస్థల్ని నిషేదిస్తే అణచివేత సులువని భావిస్తున్నారేమో అది సరియైంది కాదు. ప్రజాఉద్యమాలు వాటిపై ప్రభుత్వ అణచివేత మీరు ఊహించినట్లుగా ఎప్పుడూ ఉండదు. ఎందుకంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చూసారు కదా. మావోయిస్టు ఉద్యమ సాకుతో మీరు నిర్బంధాన్ని అమలు పరచినా ప్రజాస్వామిక పోరాటాలను నిషేదించినా చరిత్రలో ప్రభుత్వాల ఉనికి చాలా ప్రశ్నార్థకంగా మారిపోతుంది. వాళ్ళు పాలన చేయడానికి ఒక నైతిక హక్కును కోల్పోతారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాల పట్ల ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని మూలవాసీ బచావో మంచెపై నిషేదం ఎత్తివేయాలని అదే విధంగా ఆపరేషన్ కగార్ను కూడా నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తుంది. ఆదివాసీల పోరాటాల పట్ల ప్రజల సంఘీభావం అనుకున్నంతగా రాలేని పక్షంలోనే ప్రభుత్వాలు అత్యంత ధారుణంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నారు. దీన్ని మనం ప్రజాస్వామిక వాదులుగా, ప్రజలుగా ఆదివాసీల వైపు నుంచి మనం మాట్లాడి దేశానికి మూలవాసులైన ఆదివాసులను, ఆదివాసుల జీవించే హక్కును కాపాడుకుందాం. ఆపరేషన్ కగార్ ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం.

నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి పౌర హక్కుల సంఘం

# గణితమే జీవితం

సంఖ్యల సూత్రాలు మనిషి
నూతన ఆవిష్కరణ ఆనవాళ్లు
బతుకేప్పుడు భీషణమైన సంగ్రామమే
కొన్నీ చోట్ల ప్రవర్తనాలు
కొన్నీ చోట్ల భ్రమణాలు
అన్నీ చోట్ల నిత్య అసత్యాలు
చిన్న చిన్న లెక్కలలో
ఎంతటి వేదాంతం దాగుందో
ప్రతి సమస్యకు పరిష్కారముంది
ప్రతి ఒక్కరి జీవితం వృత్తం లాంటిదే
దాని చుట్టు ఎన్నెన్నో వలయాలు
ఎన్నెన్నో ప్రేరేపించే నిర్మాణాలు
లొంగక నిలిచావా
జీవనం కంకణంలా మేరవక మానదు
వైఫల్యాల ఘతాంకాలు
మనిషీకీ సహజమైన పరిమాణాలు
జీవన పౌనఃపున్య సోపానాలలో
ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ
సహచరుల హస్తాలను అల్లుకుంటూ
ఆనందంను వ్యాప్తి చేసుకొవడమే
జీవితం
జీవన ప్రయాణంలో హఠాత్తుగా
ఎదురయ్యే స్నేహలను తొందర్లో
తేల్చేయ్యక
ఎక్స్ (X) అనుకొని
సంకలనవ్యవకలనాలను
చిత్తు పటాలలో చెరిపేస్తూ సౌష్టవ
ధర్మం తో సాగిపోవటమే జీవితం
మనిషి బాహ్యాకోణం లో లెక్కించే
విలువల కంటే
అంతర కోణం లో కొలిచే ధనాత్మక
రుణాత్మక
అవసరాలే నేటి మనుష్యుల
చుట్టుకొలతలు
దత్తాంశ సారాంశాలతో పోట్లాడినప్పుడే
సజాతి విజాతి గణాంక విలువలు
తేలుస్తాయి
ఈ ధర్మాలు సిద్దాంతాలు
నిరూపణలేందుకు
ఇవీ మానవ క్రమ
అపక్రమ పునశ్చరణలో
భాగాలు
ఈ నేలపై నరుడి పోరు
కేవల నడక సాగడం కాదు
లాభనష్టాలలో తన ఎత్తు
తాను సాధించుకోవడం
నిటారుగా లంబకోణంలో
నిజాయితీకీ నిలబడక
నాణెం ఘనపరిమాణంకు ఏటావాలుగా
వంగి
నైన్టీ లకు లొంగే నరులే ఎక్కువ ఈ
లోకంలో
అనుబంధాలు స్నేహాలు
మనుష్యులను జతపరిచాయి ఒకప్పుడు
చక్రవడ్డీ బారువడ్డీల బాకీలు
నిర్ణయిస్తున్నాయిప్పుడు
రోజుకో శవాలు సమాధులలో
నిద్రిస్తుండటం
అర్ధమయ్యే వారికీ కారణాంక విభజన
తెలిసేవుండు
మహాత్ములేన్ని కన్నీటి బిందువులను
ఖండించారో
భూమి మీద నిశ్శబ్ధంగా తమ
రేఖచిత్రాలు నిలిపారు
ఇప్పటికీ చడీ చప్పుడు చేయ్యక
వీధి వీధుల్లలో విగ్రహాల ఆకారాలలో
నియమాలు భోదిస్తున్నే వున్నారు
బిక్క మోక్కంతో పుస్తకాలను పక్కకు
తోసేస్తే
చేతిలో రేఖలు ఎలా మారు
పుస్తకాలలోని లెక్కల చుక్కల్ని
చప్పరించకపోతే
సూర్యుడు ఎలా ఉదయించు
పుస్తకాలలో లెక్కలను
మస్తిష్కంలో ఎదుర్కొన్నప్పుడే
కాలపు నియంత కష్టాలనేదుర్కోగలం
గరిష్ట కనిష్ట రాశుల కాలాన్ని
మన మనస్సు లో పాతిపెట్టినప్పుడే
ఊదరంలోంచి ఉషస్సు ఉత్పత్తగు
లెక్కలతో జాగ్రత్త సుమా.....
బడ్జెట్ కేటాయింపు సమీకరణలలో
పూర్ణాంకం తేడా వచ్చినా
ప్రేమించే నోట లావాలు ప్రవాహించు
సుఖదుఃఖాలనీ సర్వసమానంగా
సాయంత్రపు చీకటిలా ఎవరైతే
సేవిస్తారో
వారి హృదయపు మధ్యభాగంలో
ఎలాంటి శూన్యము
ఆవరించదు



డా. ఐ. చిదానందం
తెలుగు - స్కూల్ అసిస్టెంట్
రంగారెడ్డి జిల్లా
8801444335

# టమాట సాగు.."రైతుకు కష్టకాలం"..!

- భారీగా తగ్గిన ధర.
- రూ.10కి కేజీ టమాట..



**న్యాల్‌కల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** ఆరుగాలం శ్రమించే అన్నదాతకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ ఏడాది కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో ఖరీఫ్ లో సాగు చేసిన పలు పంటలకు నష్టం వాటిల్లింది. పలు పంటలు దిగుబడి తగ్గుముఖం పట్టడంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. రభి పంటల సాగులోనైనా మెరుగైన దిగుబడి సాధించి కొంతలో కొంత మేరకైనా ప్రయోజనం పొందేందుకు మండలంలో వందలాదిమంది రైతులు ఆరుతడి పంటలుగా వివిధ రకాల కూరగాయలను సాగు చేశారు. మండలంలోని మామిడిగి, గణేష్ పూర్, వడ్డీ, డప్పుర్, ఆత్నూర్, న్యాల్ కల్, టేకూర్, తదితర గ్రామాల్లో రైతులు, కౌలు రైతులు టమాట, ఆలు, ఉల్లి, మిర్చి, మెంతి, పాల, తదితర కూరగాయలు, ఆకు కూరలను సాగు చేశారు. ఉల్లి పంటకు ప్రస్తుతం ధర ఆశాజనకంగా ఉన్నప్పటికిని, టమాట ధర ఏకంగా భారీగా తగ్గుముఖం పట్టడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. శనివారం, ఆదివారం, జహీరాబాద్, న్యాల్ కల్, రాయికోడ్, మండలాల్లోని పలు మార్కెట్లో ఏకంగా కేజీ టమాట రూ:10 పడిపోయింది. మార్కెట్లో పక్షం, పాతిక రోజుల క్రితం కేజీ టమాటా ధర రూ: 50/60 క్రయ, విక్రయాలు జరగ్గా తాజాగా రెండు రోజులుగా ధర భారీగా తగ్గుముఖం పట్టింది. రైతుల పొలాల్లో టమాట పంట చేతికి వచ్చిన సమయంలో ధర పతనం కావడం పట్ల రైతులు తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నారు. తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్ పంటలు, ధర ఘాతంతో రబీలో సాగు చేసిన పలు కూరగాయలు, ఆకుకూరలకు ధరలు తగ్గుముఖం పట్టడంతో రైతులు, కౌలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది.

# చరిత్ర ప్రతి మలుపునకు గమ్యం కమ్యూనిజం

- కమ్యూనిజం భావజాలంతో ఆరభించిన తొలి రాజకీయ పార్టీ సిపిఐ
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్




**హుజూర్‌నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** చరిత్ర ప్రతి మలుపులో గమ్యం కమ్యూనిజమేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో సిపిఐ 100 వసంతాల ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిజ భావజాలంతో ఆవిర్భించిన తొలి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు.1925 డిసెంబర్ 26వ తారీఖున ఆవిర్భవించి ఆనాటి నుండి పేద ప్రజల, నిమ్నవర్గాల సమస్యలపై వివిధ రూపాలతో పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. కమ్యూనిజం ఒక నిజం లాంటిదని దానికి మరణం ఉండదన్నారు. ఈ నెల 26న ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాన సిపిఐ జెండాను ఎగురవేసి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ నెల 30న సిపిఐ 100 వసంతాల ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లతో పాటు పలువురు సిపిఐ ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలిపారు. సన్నాహాక సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్లో చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకున్నది. సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి జేఏసి జిల్లా అధ్యక్షులు ఎల్లగౌడ్,ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలకి కేంద్రం పూర్తి స్వేచ్ఛనిచ్చాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు వారికి పేస్కేల్ అమలు చేయాలని అలాగే ఈ కస్తూర్బా పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు, అనాథ పిల్లలు చదువుకుంటారని ఉద్యోగుల ఉద్యమంతో విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా చదువుకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ పిల్లలకు చదువు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. సమ్మె లో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విషయంలో తొందరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.కేజీబీవీ ఎస్ ఓ లు విజయ, గౌరమ్మ, షాలిని,సి ఆర్ టి మహేశ్వరీలు సిఆర్‌పి. శివకుమార్, మహేష్, మహిపాల్, పి.టిఐలు కృష్ణ, రమేష్,హైమావతి, స్నేహలత, సునీత, నాగేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో

**నాగిరెడ్డిపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని చెప్పి బాలికపై లైంగికంగా దాడి చేసిన ఓవ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు తెలిపారు.డీఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన ఓవ్యక్తి గోపాల్పేట్ గ్రామానికి చెందిన ఓమైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించి,అత్యాచారానికి పాల్పడ్డాడని,బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాల్కపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజాశాంతి పార్టీ తరపున పోటీ చేయాలి

- మెదక్ జిల్లా సర్పంచులకు కేఏ పాల్ పిలుపు



**సదాశివపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** తెలంగాణలో త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేయబోతుందని కేఏ పాల్ అన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని గమ్ సిటీ చారిటబుల్ ట్రస్టులో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు, ప్రపంచ శాంతి దూత కేఏ పాల్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోబోతున్నామని అన్నారు. గత పాలకులు సర్పంచులను అప్పుల పాలు చేసి, వారి ఆత్మహత్యలకు కారణమయ్యారని అన్నారు. తెలంగాణను అభివృద్ధి చేయడంలో బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు విఫలం అయ్యాయని ఆరోపించారు. ప్రజాశాంతి పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి గ్రామంలో రోడ్లు, నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అప్పులు పెరిగిపోయాయని, రాష్ట్ర ప్రజలపై లక్షల కోట్ల అప్పుల భారం మోపారని అన్నారు. మందకృష్ణ మాదిగన ఎస్సీలను మోసం చేశారని, ఆర్ కిష్టయ్య బీసీలను మోసం చేశారని అన్నారు. కులాలను తాకట్టు పెట్టి పదవిలో అనుభవిస్తున్నారని అన్నారు. సంగారెడ్డి మెదక్ జిల్లాల సర్పంచ్లకు ప్రజాశాంతి పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజాశాంతి పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మారుస్తాం..

- రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**అచ్చంపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** నల్లమల ప్రాంతంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం ను సందర్శించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన.. రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది వాటిని టూరిజం హబ్‌గా మారుస్తూ నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమవంతుగా కృషి చేస్తాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికై ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తాం. కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, దేవస్థానం పాలకమండల సభ్యులు, అర్చకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు



**మక్తల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుండి 21 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇతర ప్రాంతాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి వివిధ క్రీడలలో సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ క్రీడలలో 18 మంది బాలికలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ ,కోచ్ బి. గోపాలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ లో శివమణి, శిరీష, శాలిని. ఖో ఖో లో మహేశ్వరి, మణికుమారి. సెటిల్ బ్యాట్మింటనలో లాస్య, అంజలి. అథ్లెటిక్స్ లో మహేశ్వరి, కవిత. వాలీబాల్ లో వైష్ణవి. సైకిలింగ్ క్రీడలకు నందిని, లాస్య, మేఘన, మాధురి ,చందన, నిహారిక, దీప్తి ,జెస్సి వీరందరూ ఈ నెల 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రంలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, మహేశ్వరంలో జరుగు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో మన జిల్లా తరపున పాల్గొంటారని కోచ్ బి.గోపాలం తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో బాలికలు రాణించి పాఠశాల కీర్తి ప్రతిష్టను పెంచాలని, మా పాఠశాల విద్యార్థినులకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఉచితంగా ఇచ్చిన గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారిణులను, పి ఈ టి శ్రీలతను అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీ డిసెంబర్ 31లోగా కలెక్ట్ చేయాలి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** గ్రేటర్ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ డేటా బేస్ ప్రకారంగా మొత్తం 3,17,033 గృహాలు నాన్ రెసిడెన్షియల్ పరిధిలో కలవు. అయితే నాన్ రెసిడెన్షియల్ పరిధిలో గల వారు డిసెంబర్ 19 నాటికి 1,09,702 మంది మాత్రమే ట్రేడ్ లైసెన్స్ తీసుకొని ఫీ చెల్లించారు. మిగతా నాన్ రెసిడెన్షియల్ గా పిటీఐ నంబర్ గల వారు ఇంకా ట్రేడ్ లైసెన్స్‌లు కూడా తీసుకోకుండా ఉన్నారని తెలిపారు. సర్కిల్ వారీగా పిటిఐ నంబర్ లు నివేదిక జారి చేసిన నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్లు, సహాయ వైద్య ఆరోగ్య అధికారి లైసెన్స్ ఆఫీసర్ల సహాయ లైసెన్స్ అధికారులు, చీఫ్ వెటర్నరీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాన్ రెసిడెన్షియల్ కేటగిరిలో ఉన్నగృహ యజమానుల ఇప్పటి వరకు కు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని అర్హులైన వారందరినీ డిసెంబర్ 31లాగ జారీ చేసి ఫీ వసూలు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అభిలాష్ గౌడ్



**నిజాంసాగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా లోని ఉమ్మడి నిజాంసాగర్ మండలం నర్వ గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన కండె బొల్లారం రాజా గౌడ్, స్వరూప దంపతులకు రెండవ కుమారుడైన అభిలాష్ గౌడ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు.తనదైన శైలిలో సీఎం కప్ క్రీడాలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. కబడ్డీ పోటీల్లో మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో అటు మండల ప్రజలు, గ్రామస్తులు అభిలాష్ గౌడ్ ని సన్మానిస్తూ, అభినందనలు తెలిపారు. ముందు ముందు మరెన్నో విజయ అవకాశాలు పొందాలని, తన పేరు ఊరు పేరు ను రాష్ట్రస్థాయిలో కాకుండా దేశంలోనే వినిపించేలా కృషి చేయాలని వారిని కోరారు.

అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ నేను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిని, మా నాన్న కండె బొల్లారం రాజ గౌడ్ మమ్మద్ నగర్ మండల కేంద్రంలో మెకానిక్ షాపు నడిపిస్తున్నారు, మా అమ్మ స్వరూప కూలి పని చేస్తూ మా అక్కను నన్ను చదివిస్తూ, ప్రోత్సహించారు. అలాగే వారి నమ్మకాన్ని నిలబెట్టేలా నాకు ఇష్టమైన క్రీడారంగం కబడ్డీలో సాధన చేస్తూ, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఎన్ని కావడం సంతోషంగా ఉన్నది.

# కేజీబీవీ విద్యార్థులకు విద్యను అందించాలి

- పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్






**మక్తల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** మక్తల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్ మాట్లాడుతూ గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో కస్తూర్బా గాంధీ బాలికల,కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నది. ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థం అయింది. ఆదివారం కావడంతో . ఉదయం నుంచి పేరెంట్స్ అంతా అక్కడనే వెయిట్ చేసినా వాళ్ల పిల్లలతో మాట్లాడడానికి విద్యార్థులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులంతా కోపంతో మా పిల్లల్ని మమ్మల్ని కలవనివ్వరా మాట్లాడనివ్వరా అని హాస్టల్ ముందు ఆందోళన నిర్వహించారు. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాకపోవడంతో స్థానిక మండల విద్యాధికారి అనిల్ గౌడ్ ఫోన్లో మాట్లాడి రేపు తప్పకుండ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యను కొనసాగిస్తమని హామీ ఇచ్చారు. ఇప్పటికే టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా రావడంతో విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు అజయ్ రాకేష్ గణేష్ చెన్నయ్య త్రిమూర్తులు పాల్గొన్నారు.

# ధరణీ దరిద్రం వల్ల నేను భూమి కోల్పోయా..

- న్యాయం చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్న రైతన్న
- వెంటనే స్పందించినా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ



**షాద్‌నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు సరిగారి మల్ రెడ్డి తన అవసరరీత్యా గత ఐదు సంవత్సరాల క్రితం తన సొంత పొలం సర్వే నెంబర్ 410 లో 10గుంటల భూమిని అమ్ముకున్నాడు తదనంతరం రికార్డులో 20 గుంటల భూమి అమ్మినట్టు కట్ చేశారని తను అమ్మింది 10గుంటల భూమి అయితే ధరణి దరిద్రం వల్ల మరో 10 గుంటలు ఎక్కువగా రికార్డులో కట్ చేశారని తన 10 గుంటల భూమి తన పేరు మీద పట్టా చేయడానికి గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయల చుట్టూ తిరిగిన న్యాయం జరగకపోవడంతో రైతు మల్ రెడ్డి ఆదివారం నాడు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు విన్నవించుకున్నాడు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి కచ్చితంగా నీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ధరణి దరిద్రం వల్ల చాలామంది రైతులు ఇలాంటి ఇబ్బందులు పడుతున్నారని దానికి స్వస్తి చెప్పి భూ భారతిని తీసుకొస్తున్నామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
23 డిసెంబర్ 2024

# రాజ్యాంగానికి ప్రజలే హక్కుదారులు..

- దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి
- అమిత్ షా రాజీనామా చేయాలి
- ఎంపీ మల్లు రవి, ఏమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగానికి ప్రజలు హక్కుదారులు రాజకీయ నాయకులు కౌలుదారులని, దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యంని కాపాడడం కోసం రక్షణ కవచం లాగా ఏర్పడి దేశాన్ని రక్షిచాలి అని పార్లమెంట్ ఎంపీ మల్లురవి అన్నారు. వనపర్తి లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ పార్లమెంటులో సమావేశంలో పార్లమెంటు సభ్యుల ఎదురుగా రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ను అవమానం చేసి మాట్లాడిన బిజెపి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించాలి. భారత పౌరులకు హక్కులు, స్వచ్ఛలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించారు. వాటిని హరించకుండా భారత దేశ పౌరులు గట్టిగా సమాధానం చెప్పాలని అని అన్నారు. రాజ్యాంగానికి పట్టాదారులు ప్రజలు.రాజకీయ నాయకులు కౌలు దారులు లాంటివారు కొద్ది రాజులు ఉండిపోయేవారు మాత్రమే అన్ని అన్నారు.ప్రజాస్వామ్యం మీద దాడి చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని దేశం లో ఉన్న ప్రజలందరూ గమనించారు అన్ని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఇండియా కూటమి నేతలు పార్లమెంటులో ఉన్న



అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం అన్నారు. ప్రధానమంత్రి మోడీ,అమిత్ షా రాజ్యాంగం,ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారు అన్ని అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంని గద్దె దించే విధంగా భారత పౌరులు కృషి చేయాలి అన్నారు. ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడిన వ్యాకలను త్రీవంగా ఖండిస్తున్నామని అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పి ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు అని అన్నారు ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ,నియోజవర్గ సమన్వయకర్త లకాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలని కాంగ్రెస్ రాష్ట్రా నాయకులు పులిమామిడి రాజు అన్నారు. పట్టణంలోని గురునగర్ కాలనీలోని 10వ వార్డులో బగిలి శ్వేత- విష్ణు వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కేతకి లేడీస్ ఎంపోరియంను పులిమామిడి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నెటి యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలని సూచించారు. నేటి కాలంలో నిత్యం పెరిగే ఖర్చులకు గాను భర్తకు చేదోడు వాదోడుగా భార్య కూడా సంపాదిస్తే కుటుంబం మీద భారం పడకుండా ఉంటుందని పులిమామిడి రాజు అన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, బామిని రవి కుమార్, నర్సింలు గోల్డ్ స్మిత్, ప్రతాప్ రెడ్డి, తాలెల్మ రాము, సోమ శంకర్ పాల్గొన్నారు.



## ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని శాలివాహన వెల్ఫేర్ అసోసియేషన్, సాయిరామ్ నగర్ లోని 2బిహెచ్ కే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని ఉప్పల్ నీ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బట్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, కాశీ, శాలివాహన కాలనీ ప్రెసిడెంట్ శంకర్ , ప్రధాన కార్యదర్శి శ్రీలత, కోశాధికారి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి వాలీ 2బిహెచ్ కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు నాయక్ , ప్రధాన కార్యదర్శి షఫీ, రవీంద్ర, సఫి, సునీత నాయకులు బంక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో అందరూ కలిసి ఉంటేనే అభివృద్ధి

- బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** కాలనీలు అభివృద్ధి జరగాలంటే కాలనీ వాసులందరూ ఐకమత్యంతో ఉండాలని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని సాయి మారుతి నగర్ రోడ్ నెంబర్ బోర్డ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ ముఖ్య అధిదిగా పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని దీనికి ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజల కూడా సహకరిస్తున్నారని అందరి సహకారంతోనే బోడుప్పలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కాలనీలలోని ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను సంబందిత అధికారులకు చెప్పి పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ఫెడరేషన్ అధ్యక్షులు రాపోలు రాములు, రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ఉప అధ్యక్షులు తరుణ్ గౌడ్, 7వ వార్డు డివిజన్ ఇంచార్జ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్




పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఫెడరేషన్ అధ్యక్షులు లింకన్, సాయి మారుతి నగర్ అధ్యక్షులు రాంబాబు, జనరల్ సెక్రెటరీ చందు, ట్రెజరర్ మల్లేష్, గాయత్రీ నగర్ కాలనీ ఫేస్ వన్ అధ్యక్షులు లింగరాజు, జనరల్ సెక్రెటరీ మధు యాదవ్, న్యూ సాయి మారుతి నగర్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, మాజీ అధ్యక్షులు నర్సింగ్ రావు, సాయి మారుతి నగర్ కాలనీవాసులు శ్యామ్ ,సోమన్న, నర్సిరెడ్డి, సంతోష్ రెడ్డి, మల్లేష్, యాదగిరి, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎలక్ట్రిక్ వాహనాలతో వాయు కాలుష్యానికి చెక్

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** ఎలక్ట్రిక్ వాహనాలతో వాయు కాలుష్యానికి చెక్ పెట్టవచ్చుని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం తాండూర్ పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలో నూతనంగా శ్రీ ఆంజనేయ ఆటో మొబైల్స్ షాప్ ప్యూర్ ఇవి నూతన ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాల షోరూమ్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలతో వాహన కాలుష్యాన్ని నిర్మూలించవచ్చుని తెలిపారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఆంజనేయ ఆటోమొబైల్స్ యాజమాన్యం శేఖాపూరం ఆంజనేయులు, కృష్ణ కుమార్, వరుణ్ కుమార్ సాయి శశాంక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కోసం సర్కారుకు 'స్కై' వినతి

- నిర్విరామంగా 267వ అన్నదాన కార్యక్రమం





**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** అనాథలు, అభాగ్యులకు కుటీర పరిశ్రమల్లో శిక్షణ అందించి స్వయం ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్కై ఫౌండేషన్ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో రోజు రోజుకు నిరాశ్రయుల సంఖ్య పెరుగుతోందని పేర్కొంది. దీంతో ఆశ్రయం కరువై ఆకలితో అలమటిస్తూ రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద దయనీయ స్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. తన నిరంతర కార్యక్రమంలో భాగంగా ఆదివారం 267వ అన్నదాన కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించిన స్కై ఫౌండేషన్.. అభాగ్యులందరికీ ఆశ్రయం కల్పించి ఆహారం, వైద్యం అందించాలని కోరింది. హైదరాబాద్ నగరంలో వాహనంలో సంచరిస్తుండగా ఆకలితో ఉన్న అనాథలకు, నిరాశ్రయులకు, సంచార జాతులవారికి తమవంతు చేయూత అందిస్తున్నామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. వీరి బతుకులు బాగుపడాలంటే ప్రభుత్వం స్పందించాలని, ఉపాధి మార్గాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ పావని, సేవా సభ్యులు నేహా ఆఫ్సారి, అఖిల్, ఇఫ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక పునర్వికాసం అవసరం

- పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం జాతీయ అధ్యక్షులు

**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** భారత సమాజంలో సాంస్కృతిక పునర్జీవనం, పునర్వికాసం నేడు ఎంతైనా అవసరం ఉందని అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకోబోతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కులాలు, మతాలు, అసమానతలు, విద్వేషాలు లేని సమాజాన్ని సాధించుకున్న రోజున గురజాడ, శ్రీశ్రీ, గుర్రం జాషువా ల సాహిత్యం చదివే అవసరం ఉండదన్నారు. ప్రజలు పఠనా శక్తిని పెంచుకోవాలని, అద్భుతమైన తెలుగు ప్రధాన వక్తగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ గత 50 సంవత్సరాలుగా అందిస్తున్న సాహిత్యం సమాజ మలుపులో కీలక పాత్ర పోషించిందన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ విమర్శ వ్యాసాలు దీపికకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రసంగిస్తూ సాహిత్యానికి రచ్చబండ, వేల మిత్రులకు అండ, మా పెనుగొండ అని వారి సాహితీ సేవలను కొనియాడారు. పెనుగొండ వారి స్నేహభావంతో పూర్తిగా



ప్రభావితమైన వ్యక్తినని తన అనుభవాలను పంచుకున్నారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె. శరత్ చంద్ర ప్రసంగిస్తూ అరసంలో సామాన్య సభ్యునిగా చేరి, 50 సంవత్సరాలు పయనించి జాతీయ అధ్యక్షులుగా ఎంపిక కావటం, నేడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సాధించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ వి. సింగారావు, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, కాట్రగడ్డ దయానంద్, సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతి రావు, రచయిత సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, సీనియర్ న్యాయవాది గూడవల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ కార్పొరేషన్లలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ బండ్లగూడ జాగీర్ చౌరస్తా వద్ద జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ సిఐటియు గండిపేట కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే డైలీ వైస్ తదితర పద్ధతుల్లో పనిచేసిన పర్మినెంట్ చేయకుండా, కార్మికుల ప్రయోజనాలు, ప్రభుత్వ సంక్షేమలు అమలు కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1సం. పూర్తి ఐనా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు.విధి నిర్వహణలో పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణిస్తున్నారు ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంఐఆర్ ఫిక్స్ ప్లే కార్మికులను పర్మినెంట్ చేయాలని, 2వ పీఆర్సీని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కార్మికులకు 8 గంటల పని దినం అమలు



చేయాలని కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చుల నిమిత్తం రూ.50వేలు తక్షణమే కుటుంబానికి అందజేయాలని, కార్మికులకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రైన్ కోట్లు, స్వెటర్లు, కొబ్బరినూనె ఇతర సామాగ్రిని పూర్తిస్థాయిలో అందజేసి, పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో చేయడం లేదని, జమ చేయని మున్సిపల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు సురేష్, జగన్ సుభాష్, రామాంజనేయులు, నవీన్, నరేందర్ ,రాము, లక్ష్మీనారాయణ, కార్మికురాలు భారతమ్మ, అంజమ్మ. పార్వతమ్మ, స్వరూప, సావిత్రి, పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడిన కామినేని..

- పెళ్లయిన 15 రోజులకే ఘోర ప్రమాదం
- పక్కటెముకలు విరిగి.. ఊపిరితిత్తులకు పంక్చర్
- బతకడని.. నడవలేడని తేల్చేసిన పలువురు వైద్యులు
- కామినేని ఆస్పత్రిలో చికిత్సతో పూర్తిగా కోలుకున్న యువకుడు

**ఎల్బీనగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారు. పెద్దలు అంగీకరించకపోయినా పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన తర్వాత సరిగ్గా 15వ రోజున ఆ యువకుడికి ఘోర ప్రమాదం జరిగింది. వృత్తిరీత్యా ఈవెంట్ మేనేజర్ అయిన నరసింహ.. హయత్‌నగర్ సమీపంలో రోడ్డు దాటుతుండగా రాంగ్‌రూట్‌లో వచ్చిన కారు వేగంగా అతడిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని సమీపంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి, తర్వాత అక్కడి నుంచి మరో కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. దాదాపుగా వైద్యులందరూ అతడు దాదాపుగా బతకడని, బతికినా లేచి నడవలేడని చెప్పేశారు. కానీ, ప్రేమించి పెళ్లాడిన "స్వేచ్ఛ" మనసు ఊరుకోలేదు. అక్కడినుంచి కామినేని ఆస్పత్రికి తీసుకొచ్చారు. కామినేని ఆస్పత్రిలో దాదాపు ఆరు నెలలు సమగ్రంగా చికిత్సలు అందించిన తర్వాత మనిషి పూర్తిగా కోలుకుని.. తన కాళ్ల మీద తాను నడవడంతో పాటు, మళ్లీ ఈవెంట్ మేనేజ్‌మెంట్ పనులు కూడా చేసుకుంటున్నాడు. అత్యంత సంక్లిష్టమైన ఈ కేసులో న్యూరోసర్జరీ, కార్డియోథొరాసిక్



సర్జరీ, క్రిటికల్ కేర్ విభాగాల వైద్యులు, ఫిజియోథెరపీ విభాగం అందరూ కలిసి కృషిచేసి అతడిని మామూలు మనిషిగా చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ క్రిటికల్ కేర్, ఎక్మో సర్వీసెస్ నిపుణుడు డాక్టర్ బి. కిషన్ సింగ్ తెలిపారు. ఇక్కడకు వచ్చేసరికి నరసింహకు పక్కటెముకలు విరిగిపోయాయి. దాంతో ఊపిరితిత్తులకు పంక్చర్ అయ్యింది. శ్రమించి విజయవంతంగా వైద్య సేవలు అందించి మాములు స్థితికి తీసుకోని వచ్చాం అన్నారు.

# అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలి



భువనగిరి కలెక్టరేట్ ,డిసెంబర్ 22 (జనం సాక్షి)

**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నాలు నిరసనలు చేపట్టాం**

**కేంద్రంలోని ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుంది**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యంగ్యంగా మాట్లాడినందుకు, బహిరంగ క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.పార్లమెంట్ లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసన గా రాష్ట్ర రోడ్ల ,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్ర కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎంపీ మాట్లాడుతూ పార్లమెంట్ లో అంబేద్కర్ ని కించపరుస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రజలకు తెలియాలని మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు .రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి పదవికి రాజీనామా చేయాలి అన్నారు. అంబేద్కర్ పేరు పలికే బదులు ఏదైనా ఒక దేవుని పేరు పలకండి పుణ్యం వస్తుంది అని, ఒక బాధ్యతగల హోంశాఖ మంత్రి చెప్పడం రాజ్యాంగ పట్ల ప్రజాస్వామ్యం మీద గాని గౌరవం నమ్మకం లేకుండా వారి మాటల తీరు విధితమవుతుందన్నారు. .తూ తూ మంత్రంగా శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరిపారు అని,కేవలం జమిలి ఎన్నికల బిల్లు కోసమే ఈ సమావేశాలు జరిపినట్లు ఆరోపించారు. శీతాకాల సమావేశాలు మొత్తం ప్రతిపక్షాలను తప్పు బట్టే విధంగానే జరిపినట్లు తెలుస్తోంది అన్నారు.పార్లమెంట్ సమావేశం లో ఆదాని , మణిపూర్ అంశం పై కనీసం రెండు నిమిషాల పాటు అయినా చర్చ జరపాలని మేము పట్టు పట్టిన వారు చర్చ చేయకుండా ,సభను వాయిదా వేసుకుంటూ వచ్చారు అని అన్నారు.రాజ్యాంగం పట్ల బిజెపికి ఏమాత్రం గౌరవం లేదు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుంది , అందుకు పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం అని తెలిపారు. రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను నేను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పుకోవడం ఆస్యాస్పదం అని చేసిన తప్పును కప్పిపుచ్చు కొని దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని విమర్శించారు.

# ఆశాలకు ఫిక్స్ వేతనం 18వేలు ఇచ్చేదాకా పోరాటం

**ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి**

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):



ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆహోర్నిశలు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేసేదాకా పోరాటం ఆగదని తెలంగాణ ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు.

ఆదివారం ఆశాల రాష్ట్ర బస్సు జాత నారాయణపేట జిల్లా కేంద్రంకు చేరుకొన్నది.ప్రధాన రోడ్డు గుండ ర్యాలి చేసి సత్యనారాయణ చౌరస్తాలో బహిరంగ సభ జరిపారు. ఈ సభలో ఆశలనుద్దేశించి ఆమె మాట్లాడారు ,టార్గెట్లు బెట్టి పని చేయించడం ,పనికి తగ్గ పారితోషికం అంటూ ఆశా కార్యకర్తలను వేధించడం ,శ్రమ దోపిడి కి గురి చేయడం మానుకోవాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇక ఇదీ సాగదని దీన్ని ఎదుర్కొంటామని ఆమె హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యం పైన పెట్టే బడ్జెట్ను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు .వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మునిగి తేలాడుతున్నారని విమర్శించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల కనీస వేతనం18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆశలకు తమ ఆరోగ్యాలను పణంగా పెడుతూ పనిచేస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు వివో ఏ తదితర స్కీముల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని ఒకపక్క ప్రభుత్వాలు రిపోర్టు వెల్లడిస్తున్న మరోపక్క స్కీములలో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్దాక్షిణంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో 17 షెడ్యూల్డ్ పరిశ్రమలు పనిచేస్తున్న 1,20,000 మంది అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేసే విషయంలో గత కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న పల్లెత్ మాటలు మాట ఆడట్లేదని కార్మికుల సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో ఈ పాలకులు పనిచేయట్లేదని విమర్శించారు.ఉపాధి ,విద్య, వైద్యం ప్రజలకందే మౌలిక వసతుల పైన ప్రభుత్వాలు పెట్టే ఖర్చులు ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ పోతున్నాయని బడా బాబులకు లక్షల కోట్ల రూపాయలు రాయితులు కల్పిస్తున్నారని విమర్శించారు.

ఆశా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగామణి కోశాధికారి సునీత రాష్ట్రనేత నారాయణ పేట జిల్లా అద్యక్షులు బాలమణి మాట్లాడారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంక ట్రామిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు.ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పోరాటం ఆగదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ఆశా యూనియన్ నారాయణ పేట జిల్లా కార్యదర్శి గౌరమ్మ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ,జిల్లా అధ్యక్షులు బాలప్ప ,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్ సిఐటియు జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు గోవిందరాజు, జోషి తదితరులు మాట్లాడారు. అంతకు ముందు పేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశిస్తున్న ఆశ బస్సుజాతకు నారాయణపేట జిల్లా ఆశ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.బోనమెత్తి తమ సమస్యలను, తమ గోడును ప్రభుత్వం వినాలని బతుకమ్మ ఆడారు.ప్రజానాట్యమండలి కళాకారులు హనుమంతు బృందం ఆధ్వర్యంలో కళారూపాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పేట పట్టణ ఆశ యూనియన్ నాయకులు ఉమాదేవి ,నిర్మల, భాగ్యమ్మ, శ్రీదేవి కోటకొండ పి హెచ్ సి ఆశా యూనియన్ నాయకులు రాధిక విజయలక్ష్మి, నాగమణి, దామరగిద్ద మండల పి హెచ్సి నాయకులు ఆనంద, వీరామణి ,మద్దూరు పి హెచ్సి నాయకులు అమృతమ్మ గుడిమల్ పీహెచ్సీ నాయకులు స్వాతి, రాధిక ,ధన్వాడ పి హెచ్ సి నాయకులు జ్యోతి, విజయలక్ష్మి మరికల్ పి హెచ్ సి నాయకులు శశికళ, అనురాధ, ఊట్కూరు పి హెచ్సి నాయకులు బాలమణి శివమ్మ ,పులిమామిడి నాయకులు పద్మమ్మ, శేషమ్మ మాగనూర్ మండల నాయకులు శాంతమ్మ పారిజాత ,కృష్ణ మండల నాయకులు అమృత పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# “మెదక్ జిల్లాలో క్రీడల పురోగతికి ముందుకు రావాలి”



మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 (జనం సాక్షి):

క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడతాయని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా బ్యాడ్మింటన్ గౌరవ అధ్యక్షులు ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ అన్నారు. వంగ మహేందర్ రెడ్డి సౌజన్యంతో మెదక్ జిల్లా కేంద్రంలో పిఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యాయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ఆదివారం పిఆర్టీయు టిఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్, మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ గౌరవ అధ్యక్షులు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడల్లో మెదక్ జిల్లా అగ్రస్థానంలో ఉండే విధంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతి జిల్లా కేంద్రంలో మరియు మండల కేంద్రంలో ఆట మైదానాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్టీయు అధికారిక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం నుండి ప్రతి జిల్లాలో ఎస్ జిఎఫ్ గేమ్స్ కూడా ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా చూస్తున్నానన్నారు. ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడలపై చాలా ఆసక్తి కనబరుస్తూ ఉమ్మడి మెదక్ జిల్లా నుండి జాతీయస్థాయిలో విద్యార్థులను పాల్గొనే విధంగా చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. జిల్లా క్రీడల అధికారి నాగరాజు మాట్లాడుతూ.. అన్నిరంగాల్లో జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా తనవంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. జిల్లా పిఆర్టీయు అధ్యక్షులు సుంకరి కృష్ణణ మాట్లాడుతూ.. వంగ మహేందర్ రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడానికి ముందుకు రావడాన్ని చాలా సంతోషమన్నారు. మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కటకం రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మధు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి



వనపర్తి టౌన్, డిసెంబర్ 22 (జనంసాక్షి)

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ డిమాండ్ చేశారు. వనపర్తి ఆఫీస్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రేషన్ కార్డుల పై సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని ముందుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సన్న బియ్యం మళ్ళీ కార్డులు ఉన్న వారికే ప్రయోజనం ఉంటుందని, కార్డులు లేని వారి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కార్డులు కలిగిన వారి కుటుంబాల్లో పిల్లలు పెరిగి పెద్దవారయ్యారని వారి పేర్లను కార్డుల్లో చేర్చాలని ఏళ్లుగా అడుగుతున్న పట్టించుకోవటం లేదన్నారు. పాత కార్డులో వారి పేర్లు చేర్చాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. మహిళా ప్రయాణికులను ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు చిన్నచూపు చూస్తున్నారని, స్టేజీల్లో మహిళలు కనిపిస్తే బస్సులు ఆపడం లేదన్నారు. బస్సులో సీట్ల కొరకు అడిగితే ఉచిత ప్రయాణికులకు సీట్లు ఎందుకని ఎగతాళి చేస్తున్నారని ఇది కాదన్నారు. ఫిర్యాదు చేస్తే అటువంటి సిబ్బందిపై చర్య తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం చట్టం తెచ్చిన 33% రిజర్వేషన్లను కూడా షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు బాలికలపై హత్యాచారాలు, వేధింపులు పెరిగాయి అన్నారు. నేరాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన శిక్షలు పడటం లేదని, నేరస్తులకు చట్టాలంటే భయం ఉండటం లేదన్నారు. కేసుల్లో శిక్షలు పడే విధంగా సరైన సాక్షాధాలను పోలీసులు కోర్టులో సమర్పించాలన్నారు. మహిళలు సంఘటితం గా గ్రామ కమిటీలను నిర్మించు కోవాలని కోరారు. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా కార్యదర్శి గీత, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

# సమాజంలో బాధ్యత కలిగిన పౌరులం..!





వనపర్తి బ్యూరో డిసెంబర్ 22 (జనంసాక్షి)

**సమాజ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు**

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులైన తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ కమిషన్ చైర్మన్ జస్టిస్ దేవరాజుల నాగార్జున, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఇదే కళాశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థాయికి ఎదిగిన ఆర్ జె డి రాజేంద్ర సింగ్, గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సహా పలువురు తమ సహచర పూర్వ విద్యార్థులతో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని కళాశాల పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి “ సమాజంలో బాధ్యత కలిగిన పౌరులం అంటూ”.. సమాజ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన తమ గురువులకు ఘనంగా సన్మానించారు. కళాశాల స్థాపనకు కీలకమైన వ్యక్తి టైపు కృష్ణయ్య కూతురు సరళ ను, అప్పటి వనపర్తి ఎమ్మెల్యే జయరాములు కుమారుడు శ్రీనివాసులును, మరో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె జయంతి లను వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచిందని చెప్పారు. 1974లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిందని, ఇక్కడ చదువుకున్న వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. కళాశాల అభివృద్ధికి, అదేవిధంగా కళాశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ గా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తనవంతుగా లక్ష రూపాయల విరాళం ఇస్తున్నానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, సభాధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, మీడియా కమిటీ సమన్వయకర్త మల్యాల బాలస్వామి, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కళా క్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలి





కరీంనగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి)

**గద్దర్ యాది సభలో వక్తలు**

**విగ్రహ ఏర్పాటుకు కమిటీ రూపకల్పన**

**తరలి వచ్చిన ప్రజాసంఘాల నాయకులు**

**ఆటపాటలతో గద్దర్ నామ స్మరణ**

**గద్దర్ గళం ఆధ్వర్యంలో సమావేశం**

ప్రజాయుద్ధ నౌక గద్దర్ చేసిన త్యాగం అజేయమైందని కవులు కళాకారులు, మేధావులు పెద్ద మొత్తంలో కొనియాడారు. గద్దర్ గళం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవులు కళాకారుల ఆత్మీయ సమావేశం గజ్జల స్వామి అధ్యక్షతన ఆదివారం ఒక ప్రైవేటు హోటల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ఫౌండర్ కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ... ఈ దేశ సాంస్కృతిక రంగంలో గద్దర్ పోషించిన పాత్ర విలువైనదని గుర్తు చేశారు. ఆ మహనీయుని సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు. అందుకోసమే గద్దర్ గళం సంస్థ తెలంగాణ 10 జిల్లాలలో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు కార్యక్రమాన్ని తలకెత్తుకుందని గుర్తు చేశారు. అందులో భాగంగా వచ్చే నెల 31న గద్దర్ జయంతి రోజు ఆయన విగ్రహాన్ని కరీంనగర్ గడ్డమీద ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు. అలాగే కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొరవి వేణుగోపాల్ మాట్లాడుతూ గద్దర్ తెలుగు సమాజంలోనే కాదు యావత్ దేశంలోనే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఆయన పాటలు నేటికీ ప్రజల నోళ్లల్లో సజీవంగా ఉన్నాయని వాటిని ఉదాహరణ సహితంగా పాడి వినిపించారు. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడం శుభసూచకమని నిర్వాహకులని అభినందించారు. గద్దర్ కు కరీంనగర్ నేలకు విడదీయరాని సంబంధం ఉందని యాది చేసుకున్నారు. ఆయన ప్రభావంతో ఎంతోమంది కళాకారులు ఎదిగి వచ్చారని గుర్తు చేశారు. ఈ సభలో ప్రముఖ కవి రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ... తెలుగు నేల మీద ఎన్నో ఉద్యమాల్లో గద్దర్ పాటలు పోషించిన పాత్ర మరువలేనిది అన్నారు. అందుకే ఆయన జ్ఞాపకంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తూ గద్దర్ గళం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా గతంలో హైదరాబాద్ శివారులోని తెల్లాపూర్ తో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరులో వేలాది మందితో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. బహుజన ఉద్యమ నాయకులు గజ్జల స్వామి మాట్లాడుతూ కరీంనగర్ నేల నుండే విప్లవోద్యమానికి గానీ, తెలంగాణ ఉద్యమానికి గానీ సాంస్కృతిక పునాదులు పడ్డాయని, అనేకమంది కళాకారులు ఇక్కడినుండే తయారయ్యారని గుర్తు చేశారు. వారి అందరి మీద బలమైన ప్రభావం వేసినా మహా కళాకారుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. ఆ మహా కళాకారుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద గద్దర్ అభిమానుల మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ప్రముఖ నాయకులు రాములు, అజయ్, మార్వాడి సుదర్శన్, కవులు కళాకారులు అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టులు జాదవ్, జన్నారం శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**భద్రాచలం, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జనవరి 9,10 తేదీల్లో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు కలెక్టర్ కు వేదాశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి

- **డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**

**నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం నల్లగొండలోని మంతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు, రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అని పేర్కొన్నారు.అలాంటి మహెూన్నత వ్యక్తిపై పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించాడని ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని,బడుగు బలహీనవర్గాలు,దళితుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు.



కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత క్రైస్తవులు, మైనార్టీలు,అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు.విభజించి పాలించు అనే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.పార్లమెంట్లో అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ కూడా అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పార్లమెంట్‌లో ఆందోళన చేశాడని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకొని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను, అన్ని వర్గాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందని స్పష్టం చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీలో పలువురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు , కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులంతా పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి,పిల్లి రమేష్ యాదవ్,కిన్నెర అంజి,పేర్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్‌తోనే న్యాయం

**హుజూర్‌నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే న్యాయం చేకూరుతుందని టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, 19 వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజులహరిబాబు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం 19 వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే చేస్తున్నా వార్డ్ ఎన్రోల్మెంట్ అధికారి నాగేశ్వరరావు, లబ్ధిదారులతో కలిసి సర్వే తీరును ఇంటింటికి వెళ్లి టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, 19వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా సర్వే నిర్వహిస్తూ అర్హులైన నిరుపేదల లబ్ధిదారులకు స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు ఇవ్వటం జరుగుతుందని, అర్హులందరికీ న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, యూసఫ్, నాగేశ్వరరావు, ఎస్.కె మోహిన్, గీత, షేక్ అస్మా, సైదమ్మ, నాగమణి, మస్తాన్ బి, సునీత, ఎస్ కే జానీ, వెంకట్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత చక్ర సిద్ధ వైద్య శిబిరం

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్**

**జూలూరుపాడు, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** పరిధిలోని గుండెపుడి గ్రామంలో చక్కర సిద్ధ ఆధ్వర్యంలో ఉచిత సిద్ధ వైద్య శిబిరాన్ని డాక్టర్ సత్య సింధుజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన వైద్య విధానాల ద్వారా ప్రజలకు వైద్యాన్ని అందించాలనే మంచి ఉద్దేశంతో గుండెపుడి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎటువంటి మందులు ఆపరేషన్ లేకుండా ప్రాచీన చక్ర సిద్ధ వైద్యం ద్వారా ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన డాక్టర్ సత్య సింధుజ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. డాక్టర్ సత్య సింధుజ మాట్లాడుతూ ఇప్పటివరకు పట్టణాలకే పరిమితమైన ఈ చక్రసిద్ధ వైద్యం ఇకపై గ్రామాలకు కూడా విస్తరింపజేసేందుకుగాను ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇక మునుముందు కూడా ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాల్లో నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెకె ఆర్ట్స్ అధినేతలు కాళ్లూరు జగదీష్ కుమార్, యమునా కిషోర్, కాళ్లూరు వెంకటేశ్వరరావు, కాల్లూరు ప్రవీణ్, గిరి శంకర్, కొమ్మినేని కృష్ణయ్య, కొమ్మినేని పాండురంగారావు, దుద్దుకూరు సుమంత్, దిలీప్ కుమార్, ఎస్ కే జానీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి జూలూరుపాడు మండల అధ్యక్షులు మంగీలా నాయక్, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, మాజీ ఎంపిటిసి మధు,తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి వెంకటస్వామి కృషి

- **కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషిచేసిన వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ ,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని , జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించి, దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సేవలందించారని కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, సాంఘీక సంక్షేమ అధికారి రావు, తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలి



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యంగ్యంగా మాట్లాడినందుకు, బహిరంగ క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసన గా రాష్ట్ర రోడ్ల ,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్ర కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీ మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్ ని కించపరుస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రజలకు తెలియాలని మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి పదవికి రాజీనామా చేయాలి అన్నారు. అంబేద్కర్ పేరు పలికే బదులు ఏదైనా ఒక దేవుని పేరు పలకండి పుణ్యం వస్తుంది అని, ఒక బాధ్యతగల హెూంశాఖ మంత్రి చెప్పడం రాజ్యాంగ పట్ల ప్రజాస్వామ్యం మీద గాని గౌరవం నమ్మకం లేకుండా వారి మాటల తీరు విధితమవుతుందన్నారు. .తూ తూ మంత్రంగా శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరిపారు అని, కేవలం జమిలి ఎన్నికల బిల్లు కోసమే ఈ సమావేశాలు జరిపినట్లు ఆరోపించారు శీతాకాల సమావేశాలు మొత్తం ప్రతిపక్షాలను తప్పు బట్టే విధంగానే జరిపినట్లు తెలుస్తోంది అన్నారు.పార్లమెంట్ సమావేశంలో ఆదాని , మణిపుర్ అంశం పై కనీసం రెండు నిమిషాల పాటు అయినా చర్చ జరపాలని మేము పట్టు పట్టిన వారు చర్చ చేయకుండా ,సభను వాయిదా వేసుకుంటూ వచ్చారు అని అన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

- **జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు ఉమ్మడి నల్గొండ జిల్లా సీఎం కప్ వాలీబాల్ టీమ్ సెలక్షన్ కొరకు యాదాద్రి భువనగిరి,నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన టోర్నమెంట్ కమ్ సెలక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ టీమ్‌ను ఎంపిక చేసి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఖమ్మం లో రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రామచంద్రరావు, సెక్రటరీ ఆజాంబాబా, పిఈటిఏ టీఎస్ జిల్లా అధ్యక్షులుమల్లేష్, సెక్రటరీ శ్రీనివాస్,ఎస్జీ ఎఫ్ విశ్వజ్ఞ చారి,టీజీపీఈటిఏ అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారాం రెడ్డి , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, ఏడుకొండలు, మైసయ్య, రవి, కార్యాలయ సిబ్బంది రవితేజ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై నేటికీ స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

- **బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42%.కి పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా మా ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, గోవాడ కిరణ్, అనిల్, సైదులు, రమేష్, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చేయూత అందిస్తాం



**నల్గొండ రూరల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** ఎరుకల కులంలో పేద విద్యార్థులకు చేయూతను అందిస్తామని ఎరుకల ఉద్యోగుల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల వెంకన్న,చర్లపల్లి వెంకటయ్యలు స్పష్టం చేశారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎఫ్ సి ఐ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎరుకల ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా నిమ్మల వెంకన్న, కార్యదర్శిగా చర్లపల్లి వెంకటయ్య, కోశాధికారిగా సుల్తాన్ వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ చట్టసభలలో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఎరుకల కులస్తుల సమస్యల సాధన కోసం ముందుంటామన్నారు.ఈ కమిటీ ఎరుకల కులస్తుల కు విద్యాపరంగా ఎక్కువ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎరుకల ఉద్యోగుల సంఘం నాయకులు మొగిలి మల్లయ్య,వెలుగు నాగర్జున,రుద్రాక్షి భగత్,సుల్తాన్ సోమయ్య,మొగిలి విజయ శేఖర్, ఎన్ వెంకటయ్య,రుద్రాక్ష దుర్గయ్య, సుల్తాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ పదవి ప్రమాణ స్వీకారం



**నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** నాయకులుగా ఎన్నికైన వారు ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తే గుర్తింపు తానంతట అదే వస్తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆర్యవైశ్య సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీ పదవి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానిక బన్దారు గార్డెన్లో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి మాట్లాడుతూ వైశ్యులు అంటే ప్రేమ జాలి గుణం కలవారిని దైవభక్తితో పాటు సహాయం చేసే గుణం ఉంటుందని, దేవాలయాలకు అన్నదాన సత్రాలకు విరివిగా విరాళాలు ఇస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.నల్లగొండ పట్టణంలో ఆర్య సంఘ భవన నిర్మాణం కోసం ఆర్యవైశ్య నాయకులు అడిగిన ఎకరం స్థలాన్ని ప్రభుత్వపరంగా ఇప్పించడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాలువ సుజాత సహకారంతో ప్రభుత్వము నుండి ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం కూడా పేద,ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని దానికి నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం త్వరలో కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఎన్నికైన సంఘం సభ్యులు సంఘ పటిష్టతతో పాటు ఆర్యవైశ్య పేదలకు సహకార అందించడానికి పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో కమిటీలు వేయాలన్నారు. అలాగే పేద వైశ్యులకు ప్రభుత్వపరంగా వచ్చే అనేక పథకాలను వర్తింప చేయడానికి నాయకులు పనిచేయాలన్నారు. ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కృషి చేస్తూ సంఘం బలోపేతానికి పనిచేస్తానని తనకు అన్ని వర్గాల నుండి సహకారం కావాలన్నారు.తనపై నమ్మకంతో, జిల్లా అధ్యక్షునిగా ఎనుకున్నవారికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్యవైశ్య పేద మహిళలల సంక్షేమానికి అభివృద్ధికి పని చేస్తామన్నారు. మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత,ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, నూతన అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్, కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ అదనపు కార్యదర్శి నాల్లవెంకటేశ్వర్లు,కోశాధికారి జయిని రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు విద్యను అందించాలి

- **వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో ఆందోళనలో విద్యార్థులు**
- **నామమాత్రంగా విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**
- **పిడిఎస్‌యు జిల్లాప్రధానకార్యదర్శి వెంకటేష్**



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** మండలం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు గత పది రోజులుగా విద్యార్థులకు బోధన క్లాసులు జరగకపోవడంతో వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి డి ఎస్ యు) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రూరల్ మండలం లో నాయుడు పేట లో ఉన్న కేజీబీవీ నందు పి డి ఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో వినూత్నంగా పాఠ్య మరియు నోట్ బుక్స్‌తో కేజీబీవీ విద్యార్థులకు విద్యా బోదించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో కస్తూర్బా గాంధీ బాలికల,కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదన్నారు. ఈలాంటి పరిస్థితులు కనీసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థం అవుతున్నదని తెలిపారు.ఇప్పటికే టెన్త్ క్లాస్ మరియు ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చిందని, ఉపాధ్యాయులు కేజీబీవీలో చివరి మూడు నెలలు వార్షిక పరీక్షలకు సమాయత్తం చేయడానికి విద్యార్థులకు రివిజన్ వర్క్, స్లిప్ టెస్టులు, వారం వారం గ్రాండ్ టెస్టులు,మోడల్ ప్రాక్టికల్ పరీక్షలు, మోడల్ జేఈఈ మెయిన్స్,మోడల్ ఎంసెట్ పరీక్షలు,పదవ తరగతి విద్యార్థులకు రివిజన్ వర్క్ స్లిప్ టెస్ట్ లు, ఫ్రీ ఫైనల్స్, మోడల్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా సమ్మె చేస్తుండడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆందోళన కరంగా మారిందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఉపాధ్యాయులతో చర్చలు జరిపి విద్యార్థులకు పాఠ్యాంశాలు జరిగేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పి డి ఎస్ యూ పెద్ద ఎత్తున ఉద్యమలు చేపడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు శ్రీను, వెంకటేష్, అశోక్, అఖిల, స్పందన, సింధు, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# రూ.6 లక్షలలోపే కొత్త కారు..



మీరు నూతన సంవత్సరంలో బడ్జెట్ ధరలో మంచి కారు కొనుగోలు చేయాలను భావిస్తున్నారా? అయితే, మీకో మంచి ఆఫర్ అందుబాటులో ఉంది. కేవలం రూ.6 లక్ష లోపే కొత్త కారు కొనుగోలు చేయచ్చు. కంపెనీ ఇయర్ ఎండ్ ఆఫర్ కింద రూ.65 వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. మరెందుకు ఆలస్యం ఇప్పుడే బుక్ చేసుకోండి..

మరి కొన్ని రోజుల్లో 2025 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్షించేందుకు కార్ల తయారీ కంపెనీలు ఇయర్ ఎండ్ ఆఫర్లు తీసుకొస్తున్నాయి. తమ వాహనాలపై భారీ తగ్గింపు ఇస్తూ స్టాక్‌ను ఖాళీ చేస్తున్నాయి. దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ సైతం కొన్ని మోడళ్లపై డిస్కౌంట్ ఆఫర్లు అందిస్తోంది. కంపెనీ తన హ్యాచ్‌బ్యాక్ మోడల్ ఇగ్నిస్‌పై భారీగా డిస్కౌంట్ ఇస్తోంది. కస్టమర్‌లు ఈ ఆఫర్‌ను ఎక్స్ఛేంజ్ బోనస్, క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ డిస్కౌంట్ రూపంలో పొందవచ్చు. నూతన ఏడాదికి బడ్జెట్ ధరలో కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇది మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు.

మారుతీ ఇగ్నిస్ కారుపై రూ.65,000 వరకు తగ్గింపు లభిస్తోంది. అందులో రూ.40,000 వరకు క్యాష్ డిస్కౌంట్ ఉండగా.. రూ.15,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.10,000 వరకు కార్పొరేట్ బోనస్ లభిస్తుంది. ఈ ప్రయోజనాలు డిసెంబర్ 31, 2023 వరకు చెల్లుబాటులో ఉంటాయి. అయితే డీలర్‌షిప్ ప్రాంతం, కారు రంగు, వేరియంట్, స్టాక్ లభ్యత, ఇతర అంశాలను బట్టి ఆఫర్లు మారే అవకాశం ఉంటుంది. మీ సమీప అధీకృత మారుతి సుజుకీ డీలర్‌షిప్‌ను సంప్రదించి ఆఫర్ వివరాలు తెలుసుకోవడం మంచింది. ఇగ్నిస్ దాని ఇంజిన్ గరిష్ఠంగా 83 %శక్తినీ, 113 గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేయగలదు. ఈ కారులో 5- స్పీడ్ మ్యాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉంది. ఇగ్నిస్ ప్రీమియం, అప్‌డేట్ చేసిన ఇంటీరియర్‌ను కలిగివుంది. ఈ కారులో ఐదుగురు సులభంగా కూర్చోవచ్చు. స్మార్ట్ ప్లే స్టూడియో ఫీచర్‌తో కూడిన 7-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. కాల్స్, మ్యూజిక్, నావిగేషన్ వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ కూడా కారులో ఉంది. ఈ కారులో కంపెనీ నెక్సా సేఫ్టీ షీల్డ్‌ను అందించింది. ఇగ్నిస్‌కు డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన , వెనుక డోర్ చైల్డ్ లాక్, వెనుక పార్కింగ్ కెమెరా, చైల్డ్ సీట్ లాక్ యాంకర్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి.

రూ.5.84 లక్షలే..

మారుతీ సుజుకీ తన నెక్సా ప్రీమియం డీలర్‌షిప్ ద్వారా ఇగ్నిస్‌ను విక్రయిస్తోంది. దీని ధర రూ. 5.84 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతోంది. ఆపైన రూ.65 వేల వరకు డిస్కౌంట్ పొందే అవకాశం ఉంది. ఈ కారు టాప్ మోడల్ రూ.8.16 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. భారతీయ మార్కెట్లో ఇది టాటా టియాగో, హ్యుందాయ్ ఐ10, టాటా పంచ్‌లకు పోటీగా ఉందని చెప్పవచ్చు.

# రైల్వే నుంచి రూ.1374 కోట్ల ఆర్డర్..



రైల్వే శాఖ నుంచి రూ.1,374 కోట్ల భారీ ఆర్డర్ అందుకున్న క్రమంలో ఓ ఇంజినీరంగ్ కంపెనీ స్టాక్ దూసుకెళ్తోంది. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ సైతం జోష్‌లో కొనసాగుతోంది. గత 2 ఏళ్ల కాలంలో చూస్తే ఏకంగా 511 శాతం లాభాలు అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి. ఇంజినీరింగ్ సెక్టార్‌కు చెందిన మల్టీ బ్యాగర్ స్టాక్ టెక్సా మాకో రైల్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ అదరగొడుతోంది. ఈ కంపెనీ డిసెంబర్ 20న రైల్వే శాఖ నుంచి రూ. 1,347 కోట్లు భారీ ఆర్డర్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఆ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతానికిపైగా పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ శుక్రవారం డిసెంబర్ 22 రోజు ట్రేడింగ్ లోనూ మంచి జోష్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం రూ. 172.85 వద్ద కొనసాగుతోంది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తున్న ఈ స్టాక్ గురించి తెలుసుకుందాం. 2023, డిసెంబర్ 20 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ ప్రకారం.. రైల్వే బోర్డు 3400 %దీూశచీూ% వ్యాగన్‌ల తయారీ సరఫరా కోసం కంపెనీకి ఆర్డర్ ఇచ్చింది. వీటిలో 1133 వ్యాగన్‌లలో మొదటి విడత 2024, డిసెంబర్ 31 నాటికి అందించాలి. రెండో విడతలో 2025, జూన్ 30 నాటికి 1133 వ్యాగన్‌లు అందించాలి. 2025, డిసెంబర్ 31 నాటికి 3వ విడత 1134 వ్యాగన్‌లు అందించాలి. . ఈ ఆర్డర్ విలువ సుమారు రూ. 1374.41 కోట్లు అని కంపెనీ తెలిపింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లుగా నమోదు చేసింది.

కంపెనీ ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఏకీకృత మొత్తం ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. సెగ్మెంట్ నుంచి దాని స్థూల ఆదాయం 3 రెట్లు పెరిగి రూ. 616 కోట్లకు చేరుకుంది. ఇది క్రితం సంవత్సరం రూ. 192 కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 188.95 గా ఉంది. 52 వారాల కనిష్ఠ ధర రూ. 40.49 గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,574.25 కోట్లుగా ఉంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు చూసుకంటే ఈ కంపెనీ షేర్లు 196 శాతం లాభపడ్డాయి. గత ఒక సంవత్సరంలో 209 శాతం పెరిగాయి. గత రెండు సంవత్సరాలలో 511 శాతం లాభపడ్డాయి. గత మూడు సంవత్సరాలలో 550 శాతం పెరిగింది. రెండేళ్ల క్రితం ఇందులో రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.6 లక్షల పైన ఉంటుంది. అదే మూడేళ్ల క్రితం కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు రూ.6.50 లక్షల పైన విలువ ఉంటుంది.

# తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర..

క్రిస్మస్ వేళ కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ప్రకటించాయి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ. తగ్గించిన కొత్త రేట్లు డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. క్రిస్మస్ వేడుకలకు ప్రజలు సిద్ధమవుతున్న క్రమంలో కేంద్ర సర్కార్ శుభవార్త చెప్పింది. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. నూతన సంవత్సరం, క్రిస్మస్ వేడుకల సందర్భంగా నాలుగు మెట్రో నగరాల్లో19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు శుక్రవారం ప్రకటించా యి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై నగరాల్లో ఒక్కో సిలిండర్ పై రూ.39.50 తగ్గిస్తున్నట్లు వెల్లడించాయి. తగ్గించిన కొత్త రేట్లు ఈ రోజు అంటే 2024, డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. ధరలు తగ్గిన తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 1757.50కి దిగివచ్చింది. అయితే, 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ ధరలు తగ్గించినప్పటికీ డొమెస్టిక్ (గృహ వినియోగ సిలిండర్) ఎల్‌పీజీ సిలిండర్ ధరలను మాత్రం మార్చలేదు ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్ ధరలు స్థిరంగానే కొనసాగుతు న్నాయి. సాధారణంగా కమర్షియల్, డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలకు సంబంధించి ప్రతి నెల మొదటి రోజున సమీక్షిస్తాయి చమురు సంస్థలు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా ధరలను మారుస్తుంటాయి.

# అర్జెంట్‌గా మనీ కావాలా?



మీకు అత్యవసరంగా డబ్బులు అవసరమయ్యాయా? క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా? అయినే నో టెన్షన్. మీరు మీ ఎల్ఐసీ పాలసీపై చాలా తక్కువ వడ్డీకే రుణం తీసుకోవచ్చు. మరి దీని అర్హతలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అనే వివరాలు తెలుసుకుందాం. అనుకోని సంఘటన జరిగినట్లు అత్యవసరంగా పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. అప్పుడు ఏం చేయాలో తోచదు. బ్యాంకులో రుణం తీసుకోవడం అంటే కాస్త సమయం తీసుకుంటుంది. వడ్డీ రేట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి. క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్న వారికి బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు ఇష్టపడవు. అలాంటి వారి కోసం ఓ మంచి అవకాశం ఉంది. చాలా తక్కువ వడ్డీకే, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నా లోన్ పొందే సులభమైన మార్గం. అదే ఎల్ఐసీ పాలసీ పై లోన్ తీసుకోవడం. మీ వద్ద ఎల్ఐసీ పాలసీ ఉంటే చాలా వేగంగా తక్కువ వడ్డీకే లోన్ పొందే అవకాశం ఉంది. ఆ వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. భారతీయ జీవిత బీమా సంస్థలో పాలసీ కలిగిన వారు ఈజీగా లోన్ తీసుకొచ్చు. పాలసీ స్వాధీన విలువలో 90 శాతం వరకు రుణంగా ఇస్తుంది ఎల్ఐసీ. అయితే, ఎల్ఐసీ ఎండోమెంట్ పాలసీదారులకు మాత్రమే ఈ లోన్ పొందే అర్హత ఉంటుంది. ఆరు నెలలకోసారి వడ్డీ చెల్లిస్తూ పాలసీ గడువు ముగిసే వరకు అసలు చెల్లించకుండా లోన్ కొనసాగించే వెసులుబాటు ఉంది. మెచ్యూరిటీ తర్వాత వచ్చే మొత్తం నుంచి ఎల్ఐసీ లోన్ మొత్తాన్ని మినహాయించుకుంటుంది. లేదా పాలసీదారుడు మరణిస్తే పరిహారం నుంచి ఆ మేరకు తగ్గించుకుంటుంది. ఒక వేళ వడ్డీ కూడా చెల్లించకుంటే, పాలసీని ముందే టెర్మినేట్ చేసే హక్కు ఎల్ఐసీకి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

అర్హతలు ఇవే.. ఎల్ఐసీ నుంచి లోన్ తీసుకోవాలంటే పాలసీ తీసుకుని కనీసం 3 సంవత్సరాలు నిండి ఉండాలి. మీ ఇన్సూరెన్స్ పాలసీకి సరెండర్ వ్యాల్యూ ఉండాలి. పాలసీ బాండ్?ను ఎల్ఐసీకి ఇవ్వాలి. ఇంకా అర్హత ఉంటే అదే పాలసీపై రెండో రుణం కూడా తీసుకునేందుకు వీలుంది. ఎల్ఐసీ కాకుండా ఇతర ఆర్థిక సంస్థల నుంచి సైతం మీ పాలసీపై లోన్ తీసుకోవచ్చు. కాకపోతే ఎల్ఐసీ సరెండర్ విలువపై 90 శాతం వరకు లోన్ ఇస్తే ఇతర సంస్థలు ఇంత కంటే తక్కువ మొత్తం ఇస్తాయి.ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎల్ఐసీ వెబ్సైట్లో ఆన్లైన్ సర్వీసెస్ సెక్షన్‌లో ఆన్లైన్ లోన్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత రిక్వెస్ట్ ఫర్ ద లోన్ ఆప్షన్ కనిపిస్తుంది. కొత్తగా రుణం తీసుకోవాలనుకునే వారి కోసం మరో ఆప్షన్ కూడా ఉంటుంది. పాలసీదారుడి బ్యాంకు ఖాతాలో లోన్ మొత్తం జమ అవుతుంది. అందుకే దీనికంటే ముందు ఎల్ఐసీకి ఇచ్చిన బ్యాంకు అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. మీ ఏజెంటు ద్వారా కూడా ఎల్ఐసీ పాలసీపై లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే నేరుగా ఎల్ఐసీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. ఏ విధానంలో దరఖాస్తు చేసినా, రుణం మాత్రం మీ బ్యాంకు అకౌంట్?లోనే జమ చేస్తారు. మీరు లోన్ను బ్యాంకు ద్వారా చెల్లించవచ్చు. లేదా ఎల్ఐసీ కార్యాలయానికి నేరుగా వెళ్లి అయినా చెల్లించవచ్చు. అత్యవసర సమయాల్లో వేగంగా రుణం పొందొచ్చు. పర్సనల్ లోన్ కంటే వడ్డీ రేటు చాలా తక్కువ. క్రెడిట్ స్కోర్‌తో అవసరం లేదు. ఏ ఇతర అర్హత పత్రాలను ఇవ్వాల్సిన పనిలేదు. అలాగే పాలసీదారుడు అకాల మరణం చెందితే, పాలసీ బెనిఫిట్స్ను కుటుంబానికి అందజేస్తారు.

# యూనివర్సిటీలో కాల్పులకు తెగబడిన విద్యార్థి..



తండ్రితో గొడవపడి.. అతడ్ని కాల్చి చంపిన ఓ విద్యార్థి.. అటు నుంచి నేరుగా తాను చదువుకుంటోన్న యూనివర్సిటీకి వచ్చాడు. అతడు తొలుత ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే అక్కడకు చేరుకుని.. చివరకు మరో దారుణానికి ఒడిగట్టాడు. తోటి విద్యార్థులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. అత్యంత ఘోరమైన ఈ ఘటన ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ నగరంలో చోటుచేసుకుంది. ఆ దేశ చరిత్రలోనే తొలిసారి ఇంతటి దారుణం జరగడం గమనార్హం. మధ్య ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్‌లో గురువారం దారుణమైన ఘటన చోటుచేసుకుంది. రాజధాని ప్రేగ్ నగరంలోని చార్లెస్ యూనివర్సిటీలో ఓ విద్యార్థి కాల్పులకు తెగ బడ్డాడు. ఈ ఘటనలో కనీసం 15 మంది మృతి చెందగా... మరో 30 మంది వరకూ గాయప డ్డారు. కాల్పుల సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడ్ని హతమార్చారు. యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలోని ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ వద్ద ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందిత విద్యార్థి తొలుత తన తండ్రిని చంపి ఆపై యూనివర్సిటీకి వచ్చి కాల్పులకు తెగబడ్డట్టు సమాచారం.

తండ్రి హత్యలో నిందితుడి కోసం పోలీసుల గాలింపు చేపట్టిన తరుణంలోనే ప్రేగ్ నగరానికి చేరుకుని ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీస్ చీఫ్ మార్టిన్ వాండ్రసెక్ తెలిపారు. ఆత్మహత్య చేసుకోడానికి నిందితుడు ప్రేగ్‌కు వస్తున్నట్టు తెలుసుకుని.. అతడి కోసం ఛార్లెస్ యూనివర్సిటీ ఫిలాసఫీ విభాగం భవంతిలో పోలీసులు గాలిస్తుండగా మరో భవనంలోకి వెళ్లాడు. కాగా, గతంలో రష్యాలో జరిగిన ఇటువంటి ఘటనను స్ఫూర్తిగా తీసుకుని నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై చెక్ రిపబ్లిక్ అధ్యక్షుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు. ఈ ఘటనపై ఇతర ఐరోపా దేశాధినేతలు విచారం వ్యక్తం చేశారు. 1993లో స్వతంత్ర దేశంగా చెక్ అవతరించిన తరువాత మొదటిసారి జరిగిన అత్యంత దారుణమైన కాల్పుల ఘటన ఇదే. దీంతో యావత్ దేశం షాక్‌లో కూరుకుపోయింది. చెక్ హోమ్ మంత్రి విట్ రక్సున్ మాట్లాడుతూ... ఘటనలో వేర్పాటువాద లేదా తీవ్రవాద కోణం లేదన్నారు. నిందితుడు తన స్వస్థలం హోస్టన్‌లో గురువారం ఉదయం తండ్రి చంపి.. రాజధానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వచ్చాడని అన్నారు. తరువాత అతడి ఇంటిలో చేసిన తనిఖీల్లో ప్రేగ్‌లో డిసెంబరు 15న మరొక వ్యక్తి, అతడి 2 నెలల కుమార్తెను హత్య చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. అయితే, విద్యార్థికి గతంలో ఎటువంటి క్రిమినల్ రికార్డు లేదని అధికారులు చెప్పారు. ముష్కరుడి ఒంటిపై తీవ్ర గాయాలున్నాయని, అయితే అతడు తనను తాను చంపుకున్నాడా లేదా పోలీసులు జరిపిన కాల్పుల్లో కాల్చి చంపబడ్డాడా అనేది స్పష్టంగా తెలియరా లేదని పేర్కొన్నారు. దుండుగుడి కాల్పుల నుంచి

తప్పించుకోడానికి పలువురు విద్యార్థులు భవంతిపై నుంచి దూకి ప్రాణాలు కాపాడుకు న్నారు. ఈ క్రమంలో వారికి గాయాలైనట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# పూంఛ్ దాడికి ముందు ఉగ్రవాదుల రెక్కీ..



జమ్మూ కాశ్మీర్‌లో సైన్యంపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు అధికారులు చెబుతు న్నారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్న అధికారులకు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సైనికుల వాహనాలు వెళ్తాయని తెలిసి.. ఆ ప్రాంతంలో ముందు గానే ఉగ్రవాదులు రెక్కీ నిర్వహిం చినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. నెల రోజుల వ్యవధిలోనే ముష్కరులు రెండుసార్లు దాడులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. జమ్మూ కాశ్మీర్‌లో సైనికులు వెళ్తున్న వాహనాలపై గురువారం ఉగ్రవాదులు కాల్పు లకు తెగబడిన ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు అమరులు అయ్యారు. గత నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఈ దాడికి పాల్పడేందుకు ముష్కరులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్న ట్లు తెలుస్తోంది. ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి.. ఆ తర్వాత మూల మలుపు వద్ద కొండల్లో దాక్కొని దాడులు చేసినట్లు భద్రతా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై ఇప్పటికే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

గురువారం జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై ఉగ్రవాదులు భీకర కాల్పులకు తెగబడ్డారు. అయితే అక్కడే కొండపై నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే దాడికి ముందు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి నట్లు తెలుస్తోంది. పూంఛ్ జిల్లాలోని ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మధ్య గల ధత్యార్ మోర్ వద్ద గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు సైనికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. సైనిక వాహనాలపై బుల్లెట్ల వర్షం కురిపించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపగా.. అప్పటికే వారు అక్కడి నుంచి పారిపోయినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. అయితే ఉగ్రవాదులు చేసిన దాడిలో ఐదుగురు సైనికులు అమరులయ్యారు. అయితే ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మార్గంలో ప్రమాదకరమైన మూలమలుపు ఒకటి ఉంది. దీంతో అక్కడే సైనిక వాహనాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు నిర్ణయించుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉన్న కొండల్లో ముందుగానే నక్కి ఉన్న ముష్కరులు.. ఆ ప్రమాదకరమైన మూల మలుపు వద్ద సైనిక వాహనాలు నెమ్మదిగా ప్రయాణించగానే కాల్పులకు దిగారు. వాహనాలు స్లోగా వెళ్తున్నప్పుడు సులువుగా దాడి చేయవచ్చని.. ముష్కరులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడి కోసం ఉగ్రవాదులు ముందుగానే రెక్కీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ధేరా కి గాలి ప్రాంతంలో ఓ ఆపరేషన్ కోసం సైనికులను తరలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవా దులు కొండల్లో నక్కి ఉండి కాల్పులకు పాల్పడినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిగిన ప్రాంతంలో భద్రతా సిబ్బంది కార్డన్ సెర్చ్ చేపట్టి అనువణువూ గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లతో పాటు డ్రోన్లను ఉపయోగించి గాలింపు ఆపరేషన్ చేపట్టారు. అవసరమైతే అదనపు భద్రతా సిబ్బందిని మోహరించి ముష్కరులను పట్టుకుంటామని ఆర్మీ అధికారులు ప్రకటించారు.ఈ దాడికి బాధ్యత తమదే అని పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఇప్పటికే ప్రకటించుకుంది. మరోవైపు.. సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు చేయడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం పెను సంచలనంగా మారింది. గత నెల రాజౌరీ జిల్లాలో ఉగ్రవాదులు ఇలాగే గుహల్లో నక్కి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఆ ఘటనలో ఇద్దరు యువ కెప్టెన్లు, ముగ్గురు జవాన్లు అమరులయ్యారు.

# లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ

శివరామచారి రాత్రి పూట హైవేలపై లారీలు వెళ్తూ ఉంటాయి. లారీ డ్రైవర్లు నిద్ర లేకుండా వందల కిలోమీటర్లు డ్రైవింగ్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. దీంతో రాత్రి పూట రోడ్ యాక్సిడెంట్‌లను నివారించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లారీ డ్రైవర్లకు ఉచితంగా టీలు సరఫరా చేయాలని నిర్ణయించింది. వేడి వేడి టీ తాగడం వల్ల నిద్ర మత్తు వదిలి ప్రమాదాలు జరగ కుండా ఉంటాయని భావిస్తోంది. అతి వేగం, నిద్రమత్తు కారణంగానే రాత్రి పూట చాలా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. నిరంత రాయంగా లారీ డ్రైవర్లు వందల కిలోమీటర్లు ప్రయాణించడం వల్ల అలసటతో నిద్రమత్తు వచ్చి ప్రమాదాలకు కారణం అవుతూ ఉంటాయి. అయితే ఇలాంటి ప్రమాదాలు అర్ధరాత్రులు చోటు చేసుకోకుండా ఒడిశా ప్రభుత్వం కొత్త ప్రయత్నానికి తెర తీసింది.



రాత్రి పూట హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లకు నిద్రమత్తు వదిలేలా వేడి వేడి టీని ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే హైవేలపై ఉన్న దాబాల్లో లారీ డ్రైవర్లకు ఉచితంగా ఛాయ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. హైవేల పక్కన ఉన్న దాబాలు, హోటళ్లలో లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ అందించాలని ఒడిశా ప్రభుత్వం సూచించింది. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ముందుగా రోజూ రాత్రి 3 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ఫ్రీ ఛాయ్ ఇవ్వనున్నట్లు చెప్పింది. అయితే ఈ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఒడిశా రవాణా శాఖ మంత్రి టుకుని సాహు గురువారం వెల్లడించారు. రహదారులపై తరచూ జరుగుతున్న ప్రమాదాల్లో ఎంతోమంది చనిపోతున్నారని.. ఈ పరిస్థితిని నియంత్రించాలని సీఎం నవీన్ పట్నాయక్ ఆదేశాలు జారీ చేశారని మంత్రి టుకుని సాహు చెప్పారు. హెల్మెట్‌లు లేకుండా బైక్‌లు నడపకూడదని ఇప్పటికే ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు వివరించారు.




మరోవైపు.. సరకు రవాణా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు రాత్రిళ్లు నిద్రలేమితో ఉంటారని.. అలాంటి వారికి హైవేలపై ఉండే దాబాలు, హోటళ్లలో ఫ్రీ టీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. టీ తాగిన తర్వాత లారీ డ్రైవర్లు కొద్దిసేపు రెస్ట్ తీసుకునేలా హైవేల పక్కన కొన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఒడిశా ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతోపాటు ఒడిశాలోని 30 జిల్లాల్లో లారీ టెర్మినల్స్ నిర్మిస్తున్నామని.. అందులో లారీ డ్రైవర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రైవర్లు నిద్రపోవడానికి, స్నానాలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
23 డిసెంబర్ 2024

# పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవ వేడుకలు






**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**

స్థానిక మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఫామ్ – జామ్ – ఫామిలి – ఫన్ అనే పేరుతో వార్షిక క్రీడోత్సవాలను పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు.
ఈ సంధర్భంగా తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు మనోల్లాసానికి ప్రత్యేకంగా ఆటలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో తల్లిదండ్రులు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు చేసిన కవాతు, కర్రసాము, పిరమిడ్స్ విన్యాసాలు, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద రావు మాట్లాడుతూ, క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆనందాన్ని కలుగజేస్తాయి. కావున విద్యార్థులు తమ నిత్య జీవితంలో క్రీడలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని హితోపదేశం చేశారు. పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు, విద్యార్థిని విద్యార్థులకు పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను చైర్మన్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, రాకేష్, ప్రాచీ, హనుమంతరావు, వి.యు.యం. ప్రసాద్, టి. యస్వి. రమణ, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# బోధన్ కోర్టులకు ప్రభుత్వ న్యాయవాదుల నియామకం

**బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి )**







నిజామాబాద్ జిల్లా బోధన్ లో గల అదనపు జిల్లా జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జిలకు ప్రభుత్వ న్యాయవాదులను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాల కార్యదర్శి ఆర్.తిరుపతి వేరువేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులో బోధన్ ఐదవ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు గాను అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా మహమ్మద్ గౌసుద్దీన్ ను, బోధన్ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బొగ్గుల రవీందర్ ను, బోధన్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా బోనాల మాధవి లతను నియమించడం జరిగింది. ప్రభుత్వ న్యాయవాదిగా నియమించబడిన మహమ్మద్ గౌసుద్దీన్ స్థానికంగా సీనియర్ న్యాయవాదిగా ఉండటంతో పాటు గతంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. పట్టణములో సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ఉన్నారు. సహాయ న్యాయవాదిగా నియామకం పొందిన బొగ్గుల రవీందర్ 1992 నుండి న్యాయవాదిగా బోధన్ కోర్టు నందు సేవలు అందిస్తున్నారు. పట్టణ మున్నూరుకాపు సంఘము కోశాధికారిగా సేవలను అదించారు. బోధన్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించబడిన బోనాల మాధవిలత స్థానికంగా న్యాయవాదిగా విధులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ న్యాయవాధులుగా నియామకం పొందిన మొహమ్మద్ గౌసుద్దీన్, బొగ్గుల రవీందర్, బోనాల మాధవి లత మాట్లాడుతూ, తమకు కేటాయించిన విధులను నిర్వహించి ప్రభుత్వానికి మా సేవలను అందిస్తామన్నారు. తమ నియామకానికి కృషిచేసిన స్థానిక బోధన్ శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :**



ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రతను ప్రజలకు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ, పి.హెచ్.సీలను సీ హెచ్ సీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంకనూ 300 పైచిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు ఆదివాసి ప్రాంతాలలో వీటి ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఇటీవలే 213 నూతన అంబులెన్స్ లను ప్రజలకు అంకితం చేసిందని గుర్తు చేశారు. ఇంకనూ మరో 85 వరకు అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని వివరించారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు వీలుగా జాతీయ రహదారులపై ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, వాటికి అంబులెన్స్ లను అనుసంధానం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించామన్నారు. వైద్య సేవల కోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా, అభద్రతాభావానికి గురికాకుండా వారికి అన్ని విధాలుగా ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రతి చోట సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా 90% వరకు ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతూ, అనేక రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగింద న్నారు. అదనపు లేబరేటరీలను ఏర్పాటు చేస్తూ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లను నూతనంగా నియమిస్తున్నామని వివరిం చారు. అవసరం అయిన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతు న్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో మెడికవర్ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాదన వీర శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్య శిబిరాలతో అనారోగ్య సమస్యలు ముందే తెలుసుకొని చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజల కోసం మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ శిబిరంలో 261 మందికి ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసిజి, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదని వీరశేఖర్, తక్కిడి రవీందర్ రెడ్డి, మాతంగి శంకర్, కిరణ్, మాదని వీరయ్య, నగునూరి శ్రీనివాస్, గాంకిడి లక్ష్మారెడ్డి, మాదని సంతోష్, అడిచెర్ల తిరుపతి, మాదని వీర శంకర్, అడిచెర్ల మహేందర్, వడ్లకొండ సాయికిరణ్, మాదన శ్రీనివాస్, పోలు రమేష్, గంగిడి బాపురెడ్డి, జక్కోజు రమేష్, జక్కోజి సురేష్, శ్రీరామోజు శ్రీనివాస్, ధుండే వీర శేఖర్, ధుండే సతీష్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికూలీలతో పాటు వ్యవసాయ కూలీలకు ఆసరా భృతి అందించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (జనం సాక్షి)**




ఉపాధి కూలీలతో పాటు అన్ని రకాల వ్యవసాయ కూలీలకు ఆసరా భ్రుతి అందించాలని,కొంతమందికె ఆసరా భృతి ఇవ్వడమంటే ఎగనామం పెట్టడమేనని, అందరికి ఆసరా భృతికోసం పెద్దఎత్తున ఉపాధికూలీలతో పాటు అన్నీ రకాల వ్యవసాయ కూలీలకు అందరికి ఆసరా భృతి అందించాలని, ధర్నా నిర్వహిస్తామని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 12వేల ఆసరా భృతిని 6వేల చొప్పున రెండ విడతలుగా కూలీలకు ఈ నెల 28నుండి ఇవ్వనున్నట్టు ప్రకటించడం హార్షించదగ్గ విషయమని, కాని కండిషన్ గా 100రోజులు పని చేసిన ఉపాధి కూలీలకే ఇస్తాం అనడం అమోదించదగిన విషయం కాదన్నారు. ఉపాధికూలీలు కాకుండా వ్యవసాయ రంగంలో కూడా అనేక పనులు చేసే కూలీలు ఉన్నారని, వీరికి కూడా ఆసరా భృతిని అందించాలని అయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 లక్షలు అందుకే జీవన భృతి ప్రభుత్వమే చెల్లిస్తుందని కానీ 100రోజులు పని చేసిన వారికే ఇవ్వాలని, భూమిలేని కూలీలకే ఇస్తాం అనడమంటే కూలీలకు మొండి చేయి చూపడమేనన్నారు. వందరోజులు ఉపాధి పనిచేసినవారు 25వేలు ఉన్నారని ప్రభుత్వం అంటుందని మరి వ్యవసాయ కూలీలను ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉపాధి, వ్యవసాయ కూలీ అని విభజించి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. వ్యవసాయ కూలీలను విస్మరించడం అంటే ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే నన్నారు. అన్నీ రకాల కూలీలకు ప్రభుత్వం తక్షణమే ఆసరా భృతిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ ప్రకాష్, పి డి ఎస్ యు రాష్ట్ర కోశాధికారి జి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి)**



: తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు కు 3.75 లక్షల ఎల్ ఓసి మంజూరు చేసి ఇప్పించారు. ఓదెలు నిమ్స్ ఆస్పత్రిలో గుండె సర్జరీకి సంబంధించి అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.75 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఆదివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ లో అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (జనం సాక్షి)**




కామారెడ్డి బల్దియాలో ఇంటి దొంగలపై జిల్లా కలెక్టర్ మరియు కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక అధికారులతో విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ మరియు కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆదివారం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి.ఎల్ నరసింహారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, సిపిఐ జిల్లా నాయకులు ఎం దేవయ్య, బత్తుల ఈశ్వర్, ఎం మల్లేష్, సాయిలు, కాసిం, రాజమణి, పుష్పలత, శ్యామల, నజీర్,
లక్ష్మణ్, రాజిరెడ్డి, రాజు, భీమ్, శ్రీనివాస్,లు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో అవకతవకుల పైన చర్య తీసుకుని బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపల్ కార్యాలయం అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని మున్సిపల్ వాటర్ వర్క్స్ సెక్షన్ లో భార్యలు కౌన్సిలర్లు అయితే భర్తల ఆధిపత్యం కొనసాగుతుందని వారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కామారెడ్డి మున్సిపల్ పై ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.

# కస్తూరిబా బాలికల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 22 (జనం సాక్షి)**



హనుమకొండ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి.
ఆదివారం జిల్లా కలెక్టర్ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలను మౌలిక సదుపాయాలు సక్రమంగా అందజేయడం జరుగుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా నూతన మెనూ ప్రకారంగా భోజన సదుపాయాలు అందజేయడం జరుగుతున్నదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అందుబాటులో ఉన్న వార్డెన్ మరియు ఫిజికల్ టీచర్ ఏఎన్ఎం లను విద్యార్థులకు అందజేయుచున్న ఇతర సౌకర్యాలు గురించి వాకప్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు విద్యార్థులకు చదవడంలో పలు మెలకువలు తెలుపుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శ పాఠశాలగా ఎదగాలని అభిలాషించారు అదేవిధంగా మూడో తరగతి విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించి తెలుగు పద్యాలను చదివించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ప్రేమ కళ కూడా విచ్చేసి కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం

## రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి

**పెద్దవంగర డిసెంబర్ 23(జనం సాక్షి )**



రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం.రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి,అన్నారు.ఆదివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల సమావేశం మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు గ్రామంలో ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని అప్పుడే ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుంది అని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపి అత్యధిక స్థాయిలో బీజేపీ విజయానికి క్రృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు,దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, తొర్రూరు అర్బన్, రూరల్ మండలం అద్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రాంబాబు,సోషల్ మీడియా కో కన్వీనర్ కట్టోజు భాస్కరా చారి,మండల ప్రధాన కార్యదర్శి ఎం.రాము, బూత్ కమిటీ అధ్యక్షులు రాసాల రంజిత్,కోట కుమార్ స్వామి,చాట్ల వీరస్వామి,పనికర యాకయ్య,హరీష్,రాజు, నారాయణ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి రూప కల్పనకు కృషి

**మార్పు కోసమే రాజకీయాల్లోకి..**
**మానకొండూర్ ఆత్మీయ సమ్మేళనంలో**
**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.**





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**

తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానకొండూర్ మినీ ట్యాంక్ బండ్ నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని, చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని, కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ , నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు. గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల మోడల్, కేజిబివి లలో
పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకై కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ గురుకులాలలో
కీచన్, మెస్, కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనిఅన్నారు. గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు.

# తెలంగాణ ఏర్పాటే చిరకాల స్వప్నంగా జీవించిన కాకా

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**



మాజీ కేంద్రమంత్రి , మాజీ సి.డబ్ల్యూ.సి.మెంబర్ స్వర్గీయ గడ్డం వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ, మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, మాజీ సిడబ్ల్యుసి మెంబెర్ గా, కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రజాసేవ కోసం తన జీవితాన్ని దారబోసిన గొప్ప నాయకుడు గడ్డం వెంకటస్వామి. వారు నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలు, దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి పేదల నాయకుడిగా పేరుగాంచినారు, హైదరాబాదులో నిలువ నీడలేని ఎంతోమంది అభాగ్యులకు గుడిసెలు నిర్మించి గుడిసెలు వెంకటస్వామిగా కీర్తింపబడ్డ వ్యక్తి, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన గడ్డం వెంకటస్వామి, నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలిదశ ఉద్యమంలో పోరాడి రాష్ట్ర ఏర్పాటే తన చిరకాల స్వప్నంగా జీవించిన ఆ మహనీయుని ఆశ సాధన కోసం మేమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు పులి అంజనేయులు గౌడ్, బొబ్బిలి విక్టర్, వెన్న రాజా మల్లయ్య, అజీమ్ మహమ్మద్, వంగల విద్యాసాగర్, కుర్ర పోచయ్య, దన్ను సింగ్, నాగుల సతీష్, మహమ్మద్ చాంద్, రజిత రెడ్డి, కుంభాల రాజకుమార్, గంగుల దిలీప్, పర్వత మల్లేశం, బత్తుల రాజకుమార్, నాత శ్రీనివాస్, సిరికొండ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**కరీంనగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**



కరీంనగర్ లో పీఎం కన్వెన్షన్ హాల్ లో ఆదివారం తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గ కార్యక్రమం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జనార్ధన్ న్యాంతాబాద్ నూతన కార్యవర్గాన్ని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతమహాలక్ష్మి మాట్లాడుతూ, జనార్ధన్ మన కార్యవర్గాన్ని సన్మానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు మాకు ఆదర్శం అని ఒక యువకుడిగా ఉండి నిర్భయంగా ముందుకు పోవడం మాకు మీరు ఆదర్శం అని కొనియాడారు. తదనంతరం పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జనార్ధన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిలిం లో ఉన్న వేలాది మందికి కనీసం ఎలాంటి సహాయం అందడం లేదని, చాలీ చాలని డబ్బులతో జీవితం గడుపుతూ.. ఎంతో మందికి వినోదాన్ని పంచే మీకు ఇంత కష్టాలు ఉన్న జనాలకి నవ్వులని అందిస్తారు. మీ సమస్యలు తీర్చడానికి ముందుండి పోరాడతానని మీకు బీమా సౌకర్యం, పెన్షన్ సౌకర్యం ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. మీరు తలుచుకుంటే ఒక్కొకరు 200 మంది తో సమానమని మీరు స్వచ్ఛందంగా నాకోసం ప్రచారం చేయాలని, 24 గంటల మీకు అందుబాటులో ఉంటానని, మీలో వ్యక్తి గా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీత మహాలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎల్బికే సదన్ యాదవ్, డాక్టర్ శివరాం, ట్రెజరర్ రాపర్తి శ్రీనివాస్ , జనరల్ సెక్రెటరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం

**ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్**
**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :**



యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనస భ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సమాజంలో అసమానతలు, అశాంతికి ఏసుక్రీస్తు పరిష్కర మార్గం చూపించార న్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటాలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఆమె పేర్కొన్నారు. సీఎస్ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్ లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖాఆశీర్వాదం తదితరులు అతిథులను సన్మానించారు. వేడుకల్లో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు
ఊట్కూరి వెంకట రమణారెడ్డి, సులోచన-శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్, నోముల అనిల్, అంతగిరి వినయ్ కుమార్ తోపాటు పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# భావి తరాల కోసం విద్యను అగ్రభాగాన నిలిపాం



మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,డిసెంబర్22(జనంసాక్షి)**

కీర్తిప్రతిష్టల కోసం కాకుండా భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యారంగంలో వనపర్తిని అగ్రభాగాన నిలిపానని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు .స్థానిక రాణి లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నిరంజన్ రెడ్డి మాట్లడుతూ తాను ఈ కాలేజీలో చేరిన చదవక పోయినా అత్యంత అనుబంధం ఉందని అన్నారు. నేను చదువుకొనే రోజులలో మా మామయ్య మాజీ ఎం.ఎల్.ఏ డాక్టర్.బాలకిష్టయ్య ఈ కళాశాలను ప్రభుత్వపరం చేయడానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు .వనపర్తి నియోజక వర్గాన్ని విద్యలో అగ్రభాగాన నిలపడానికి చిన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మరియు నేను పోటీపడి పనిచేశామని అన్నారు. డాక్టర్.బా లకిష్టయ్య మౌలిక వసతులు కల్పించడ ంలో కృషి చేస్తే, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు తాము ముందుకు
తీసుకెళ్లామని అన్నారు.నా హయాములో మంజూరు అయిన బి.సి మహిళా కళాశాల మరియు జె.ఎన్.టి.యు కళాశాల నిర్మాణాల కోసం మౌలిక వసతుల కల్పన కోసం చిన్నారెడ్డి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాణీలక్ష్మీదేవమ్మ కళాశాల ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని దానికి కొనసాగింపుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేద్దామమని విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఆహ్వాన కమిటీ నిరంజన్ రెడ్డినీ ఘనంగా సన్మానించింది. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,చిట్యాల రాము తదితరులు ఉన్నారు.



# కన్నడలో చాలా మంచి సాహిత్యం

ప్రముఖ సాహితీవేత్తలు అశ్వని కుమార్, ఆరతి హెచ్.ఎన్

**హైదరాబాద్ (జనంసాక్షి)**

హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా "సాహిత్య వేదిక పుస్తక స్ఫూర్తి" కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు అశ్వని కుమార్, ఆరతి హెచ్.ఎన్ పాల్గొన్నారు. జి. లక్ష్మి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు ప్రభావితం చేసిన పుస్తకాల గురించి చర్చించారు. ఆరతి హెచ్.ఎన్ మాట్లాడుతూ "ఇంత వరకు చదివిన పుస్తకాల్లో ఏది ప్రభావితం చేసిందని చెప్పడం కష్టం. నా తల్లితండ్రులిద్దరికి సాహిత్యంతో పరిచయం ఉండడంతో నేను పుస్తకాల ప్రపంచంలోనే పెరిగాను. నా చిన్నతనంలో మాత్రం రష్యన్ అనువాదాలు మొదటిసారి నన్ను బాగా ప్రభావితం చేసాయి. కన్నడ ఆదికవి పంపయ్య కవిత్వం, పద్యాలు బాగా ఇన్ఫ్లుయెన్స్ చేసాయి. కన్నడలో చాలా మంచి సాహిత్యం ఉంది. దేవనూర్ మహదేవ లాంటి ఎందరో నన్ను బాగా ఇన్ఫ్లుయెన్స్ చేశారు. అశ్వని కుమార్ మాట్లాడుతూ, " పుస్తకాలు మనల్ని సంపూర్ణంగా మార్చేస్తాయి. బాబా సాహెబ్ రాసిన కుల నిర్మూలన", గాంధీజీ రాసిన "మై ఎక్స్పెరిమెంట్స్ విత్ ట్రూత్", మంటో కథలు, విక్రమ్ సేథ్ పుస్తకాలు నన్ను బాగా ప్రభావితం చేశాయి" అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ అశ్వని కుమార్, ఆరతి హెచ్ఎన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకూబ్ , దేవరాజు మహారాజు, కొలకలూరి ఇనాక్, కె.శివారెడ్డి, నిఖిలేశ్వర్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు గొప్ప విషయం

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

చేర్యాలలో సీటీ స్కాన్ సెంటర్ ప్రారంభం

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 22**



: డాక్టర్లు గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ కమిషన్ మెబర్ రంగు బాలలక్ష్మితో కలిసి శ్రీ రాజరాజేశ్వర సీటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గ్రామీణ ప్రజలు ఎంతో వ్యయ ప్రయాశాల కోర్చి దూర ప్రయాణం చేసి హైదరాబాద్, సిద్ధిపేట లాంటి ఆసుపత్రులకు వెళ్తున్నారని ఈ నేపథ్యంలో అత్యాదునిక పరికరాలతో ఆసుపత్రిని ఏర్పాటుచేయడం శుభపరిణామమని అన్నారు. పేద ప్రజల కోసం డాక్టర్లు గ్రామాలో పనిచేస్తే వారికి ప్రజల అండదండలుంటాయన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ను ఏర్పాటు చేసిన అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**రేగొండ,డిసెంబర్ 22 (జనం సాక్షి):**



పేద నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 40 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.11 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మానవతాదృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ నిధి ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,నాయకులు మేకల బిక్షపతి, పున్నం రవి,షబ్బీర్ అలీ,రవి సామ్రాట్,ప్రకాష్, మోటే కిరణ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ రవీందర్,ప్రధాన కార్యదర్శి దుగ్యాల స్వామి,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి, రాస ప్రశాంత్, కొలేపాక సాంబయ్య వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పివి నర్సింహారావు మాటలు సదా ఆచరణీయం

మాజీ ప్రధాని సేవలను స్మరించుకున్న మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ (జనంసాక్షి)**



పివి నర్సింహారావుని మించిన మేధోసంపన్నుడు, దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు మరొకరు లేరని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. పివి నర్సింహారావు 20వ వర్ధంతి (డిసెంబర్ 23) సందర్భంగా వారు దేశానికి అందించిన సేవలను మంత్రి కొండా సురేఖ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డ అయిన పివి నర్సింహారావు దేశ ప్రధానిగా సేవలందించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. రక్షణ, విదేశాంగ, హెూంశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా పివి నర్సింహారావు అమలు చేసిన విధానాలు, సంస్కరణలు దేశాన్ని మేలి మలుపు తిప్పాయని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆర్థిక సంక్షోభం నుండి దేశాన్ని గట్టెక్కించి, విశ్వవిపణికి భారతదేశాన్ని అనుసంధానం చేసి, భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పివి ఖ్యాతిగడించారని కొనియాడారు. పివి నర్సింహారావు గారి ఆశయాల మేరకు ప్రజాసంక్షేమాన్ని కోరి విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రస్థానం కల్పిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. రాజకీయ వ్యవస్థ కన్నా దేశం గొప్పదనే పివి నర్సింహారావు మాటలు సదా ఆచరణీయమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# బిజీబిజీగా సాధిక్ వేదిక

**ఆదివారం కావడంతో పుస్తకప్రియులు భారీగా తరలివచ్చారు. స్టాల్స్ కలియతిరుగుతూ తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేశారు. విభిన్న రకాల పుస్తకాలు అందుబాటులో ఉండటంతో పుస్తక ప్రేమికులతో స్టాల్స్ అన్నీ సందడిగా మారాయి. ఆదివారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ కళకళలాడింది. ఒక వైపు పుస్తక ప్రియులు వెల్లువెత్తుతుంటే, తోపుడు బండి సాదిక్ అలీ వేదికపై వరుసగా పుస్తకావిష్కరణలు జరిగాయి. 'అంబేద్కరిజం అంటే ఏంటి?', 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే'తోపాటు "డాక్టర్ అంబేద్కర్ కణగారిన కులాల భవిష్యత్తు పుస్తకాల" ఆవిష్కరణ జరిగింది.**

*– హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :*

పుస్తకాల ఆవిష్కరణతో సందడే సందడి







## బొడుసు పుస్తకావిష్కరణ

సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ సంపాదకత్వంలో వచ్చిన " బొడుసు తెలంగాణ కథ – 2023" పుస్తకాన్ని కాలువ మల్లయ్య ఆవిష్కరించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో కాలువ మల్లయ్య మాట్లాడుతూ 'తెలంగాణ కథ, బహుజనుల కథ. తెలంగాణ యువతరం కూడా అద్భుతమైన కథలు రాస్తున్నారు. తెలంగాణ కథని, భాషని బతికించాలి' అన్నారు. ఇందులో ఉన్న పన్నెండు కథల్లో తెలంగాణ సామాజిక ఇతివృత్తం దాగి ఉందని గుడిపెల్లి నిరంజన్ అన్నారు. కోడూరి విజయకుమార్ మాట్లాడుతూ 'ఈ సంకలనాల ద్వారా తెలంగాణ కొత్త కథకులు బయటకొస్తున్నారు. తెలంగాణ బహుజనుల నేల. దానికి నిదర్శనం ఈ పుస్తకంలోని కథలు నిరూపించాయి" అన్నారు. కాలువ మల్లయ్య, సరోజన బండ, ఎం. దేవేంద్ర, గుడిపెల్లి నిరంజన్, కోడూరి విజయకుమార్, కె. ఆనందాచారి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన తెలంగాణ బాలోత్సవ్ కార్యక్రమాలు

హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లోని బోయి విజయ భారతి వేదికపై మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం వరకూ హైదరాబాద్ బుక్ ఫెయిర్ – తెలంగాణ బాలోత్సవ్ కార్యక్రమాలు అలరించాయి. మధ్యాహ్నం సిరి ఆర్ట్ స్వామి నిర్వహణలో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం అనిల ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన బాలల బృంద నృత్యాలు అకట్టుకున్నాయి. బాలోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ సి.ఎ ప్రసాద్ నిర్వహణలో షీరోస్ ప్రముఖ మహిళలు– ప్రదర్శన ఆలోచింపజేసింది. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసి, విజ్ఞాన వికాసానికి బాలోత్సవ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు చొక్కాపు వెంకట రమణ, భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతిగా పుస్తకాలు, సర్టిఫికెట్లు అందించారు. పిల్లల ప్రదర్శనలు ప్రేక్షులతో బోయి విజయ భారతి వేదిక ప్రేక్షకులతో నిండిపోయింది.











### ఫస్ట్ టైం బుక్ ఫెయిర్‌కు వచ్చాను

నేను బీకామ్ స్టూడెంట్‌ను, మొదటి సారి బుక్ ఫెయిర్‌కు వచ్చాను. పుస్తకాల కలెక్షన్ బాగున్నాయి. నాకు బుక్ రీడింగ్ అలవాటు ఉంది కానీ, ఎక్కువ ఆన్‌లైన్ బుక్స్ చదివేదాన్ని, బుక్ ఫెయిర్ గురించి మా ఫ్రెండ్స్ చెప్పడంతో నేను, నా ఫ్రెండ్స్ కలిసి వచ్చాం. వన్‌ఇండియన్ గర్ల్, స్టోరీస్ వి నెవర్ టెల్, ఇకిగాయ్ పుస్తకాలు కొన్నాను.

– కౌముది, హైదరాబాద్

### బుక్ ఫెయిర్ ఎక్స్‌పీరియన్స్ బాగుంది



నేను బుక్‌ఫెయిర్‌లో అన్ని స్టాల్స్ తిరిగాను. చాలా చాలా బుక్స్ ఉన్నాయి. నాకు నచ్చిన పుస్తకాలు కొనుకున్నాను. కాలేజీలో ఉన్నప్పుడు లైబ్రరీకి వెళ్లి బుక్స్ చదివేదాన్ని. అన్ని పుస్తకాలు అక్కడ ఉండేవి కావు. కానీ ఈ బుక్‌ఫెయిర్‌లో ఎన్నోపుస్తకాలు ఉన్నాయి. సైలెంట్ పీస్, ఇల్యూషన్‌తో పాటు ఫిక్షన్ పుస్తకాలు కొన్నాను. నెక్ట్స్‌ఇయర్ కూడా తప్పక వస్తాను.

– మమత కూకట్‌పల్లి

# బాలికల బంగారు భవిష్యత్తుకు రెసిడెన్షియల్ పాఠశాలలు బాటలు వేయాలి

- **కన్న కలలు సాకారం అయ్యేందుకు విద్యార్థినులు నిరంతరం శ్రమించాలి**
- **రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 ( జనం సాక్షి):** బాలికల బంగారు భవిష్యత్తుకు రెసిడెన్షియల్ పాఠశాలలు బాటలు వేయాలని మనసారా కోరుతున్నా... కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థినీలు నిరంతరం శ్రమించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ , సాంఘిక సంక్షేమ విద్యాలయ కార్యదర్శి అలుగు వర్షిని లకు పుష్పగుచ్ఛం గౌరవ వందనంతో విద్యార్థినీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో గవర్నర్ మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు. క్రీడలలో బ్యాడ్మింటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇస్తామన్నారు. చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు.

మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ దేశప్రగతి విద్యార్థుల తరగతి గదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యను ఇష్టతతో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యాలను ప్రశంసించారు.

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు.

అనంతరం రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, సాంఘిక సంక్షేమ విద్యాలయ కార్యదర్శి అలుగు వర్షిని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ నగేష్, జోనల్ అధికారులు అనంతలక్ష్మి, సక్రు నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి, తాసిల్దార్ మహ్మద్ గఫామియా, ఎంపీడీవో కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కోరబోయిన కాశీనాథ్, ముత్యం ప్రవీణ్ కుమార్, సాయిని సిద్ధిరాములు, గౌరీ శంకర్, కరెంటు రాజా గౌడ్, ఆశన్న గారి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఇంజనీర్‌గా మొహియుద్దీన్

- **నేడు సన్మానం**

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

శ్రీరాంపూర్ ఒసీ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఎండీ మొహియుద్దీన్ ను ఎంపిక చేసారు. సోమవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం లో జరుగనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మొహియుద్దీన్ కు అవార్డు తో పాటు యాజమాన్యం ఘనంగా సత్కరించనున్నారు. ఈ నేపథ్యం లో సోమవారం శ్రీరాంపూర్ ఓ సీ ఆవరణ లో మేనేజర్ బ్రహ్మాజీ రావు పీవో టీ శ్రీనివాసు,పి ఈ నాగరాజు, ఉద్యోగులు స్వీట్లు పంచి అభినందన లు తెలిపారు. మొహియుద్దీన్ సింగరేణి లో 39ఏళ్లుగా ఉద్యోగిగా, అధికారిగా కొనసాగుతున్నారు . ఫిట్టర్ గా ఉద్యోగం లో చేరి క్రమశిక్షణ తో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయికి ఎదిగారు. అన్నివిభాగాల కార్మికులు, అధికారులతో కలిసి



సంస్థ లక్ష్యాల్లో అంకితభావం తో పనిచేసి ఉత్తమ అవార్డు ఎంపికవడం సంతోష దాయకమని మొహియుద్దీన్ తెలిపారు ఆయన సేవల పట్ల తోటి కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. మొహియుద్దీన్ కు ఉత్తమ ఇంజనీర్ గా ఎంపిక కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# అద్భుతంగా భరోసా కేంద్రం నిర్మాణం

- **కరీంనగర్ కమీషనరేట్‌లో ప్రారంభించిన డీజీపీ జితేందర్**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** కరీంనగర్ కొత్తపల్లి లో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీకి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారని కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ , జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రం లలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్బిఐ బ్యాంకు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటి ముట్టడి

- **ఓయూ జేఏసీ నాయకుల నిరసన**
- **పూల కుండీలు ధ్వంసం.. టామోటాలు విసిరి నినాదాలు**
- **భారీ బందోబస్తు పెంచిన పోలీసులు**



**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** హైదరాబాదులోని అల్లు అర్జున్ ఇంటిని ఓయూ జేఏసీ నాయకులు ఆదివారం ముట్టడించారు. సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంటి గోడలు ఎక్కి టమోటాలు విసిరారు. ఆయన ఇంటి లోపల పూల కుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఇంటి ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఇంటి బయట బన్నీ కుటుంబీకులు ఎవరూ కనిపించకపోవడం, పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఓయూ జేఏసీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, అల్లు ఇంటి వద్ద భారీ బందోబస్తును పెంచారు. మరోవైపు ఆందోళనకారులు అల్లు అర్జున్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

### కేటీఆర్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్?

అల్లు అర్జున్‌పై మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ సంచలనవ్యాఖ్యలు చేశారు. ఆయన కేటీఆర్ డైరెక్షన్‌లో నటిస్తున్నారని ఆరోపించారు. నిన్న అర్జున్ మాట్లాడిన స్క్రిప్ట్ అంతా కేటీఆర్ రాసిచ్చిందేనని విమర్శించారు. కేటీఆర్‌ను నమ్ముకుంటే అర్జున్ కుటుంబం రోడ్డున పడుతుందని వ్యాఖ్యానించారు. అర్జున్ రీల్ లైఫ్‌లో హీరో.. రియల్ లైఫ్‌లో కాదని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370